


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 98 వెల : 4 ఆదివారం 23 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



● ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు ● సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి ● ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి ● చెన్నై సమావేశంలో సీఎం రేవంత్ విమర్శలు

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

**చెన్నై,మార్చి22:** డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డీ డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు

వివరాలు 2లో

## ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై

# కేంద్రం కొరడా

● 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ

● రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి



**న్యూఢిల్లీ,మార్చి 22:** ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపిం చింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్ల ను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ. 126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడు తూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధ మైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న

వివరాలు 2లో

# కాంగ్రెస్ కూడా ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారింది

● కాంగ్రెస్, బిఆరెస్ ఒకే తాను ముక్కలు

● డీలిమిటేషన్ అఖిలపక్ష సమావేశంపై ఎంపీ ఈటల స్పందన



**/హైదరాబాద్,మార్చి22:** జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారిందని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ మీద ఇప్పటివరకు కేంద్రం ఎలాంటి ప్రకటన చేయకుండానే ప్రతిపక్షాల రాద్ధంతం సరికాదని అన్నారు. తమిళనాడులో శనివారం జరిగిన డీలిమిటేషన్ అఖిలపక్ష సమావేశంపై ఎంపీ ఈటల స్పందించారు. జనాభా నియంత్రణ చేసిన దక్షిణ భారతదేశ రాష్ట్రాలను ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు ఉంటాయి తప్ప, నిరుత్సాహపరిచే విధంగా ఉండవని ఈటల పేర్కొన్నారు. కాంగ్రెస్, బిఆరెస్ రెండూ ఒకే తాను ముక్కలని, అధికారం కోసం అర్రులు చాచే వాళ్లని మండిపడ్డారు. బీజేపీ ప్రజల కోసం ఆలోచన చేస్తే వీళ్లు సొంత ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తారని

వివరాలు 2లో



వివరాలు 2లో

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

● నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సిఎం

● రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

# సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం: కేసీఆర్



**/హైదరాబాద్,మార్చి22:** రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు కేసీఆర్. 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మసాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. ఇవాళ మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు.

వివరాలు 2లో



వివరాలు 2లో

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

☛ డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం ☛ కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్

# మేకిన్ ఇండియాతో ఉదరగొట్టిన మోడీ

☛ తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం

☛ ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు



**న్యూఢిల్లీ,మార్చి22:** మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార

వివరాలు 2లో

# హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

- వరివేస్తే ఉరే అని కెసిఆర్ అనలేదా

- పాడికౌశిక్ రెడ్డికి ఘాటు సమాధానం ఇచ్చిన సీతక్క



వివరాలు 2లో

# భారీ వడగళ్ల వర్షంతో జలమయం



వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

(మొదటి పేజీ తరువాయి)

సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించా మని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు.

# భారీ వడగళ్ల వర్షంతో జలమయం

/వికారాబాద్,మార్చి22: వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోమిన్‌పేట, నవాబుపేట మండలాల్లో



వడగండ్ల వాన కురిసింది. దీనికి తోడు ఈదురు గాలులు వీయడంతో నవపేట మండలం చిట్టిగిద్ద గ్రామ సమీపంలో భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో వడగండ్ల వర్షం కురిసింది. సాయంత్రం వేళ ఉరుములు, మెరుపులతో మొదలైన వాన గంటసేపు కురిసింది. భారీ వర్షానికి జహీరాబాద్‌లోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. జహీరాబాద్‌తో పాటు- మునిపల్లి, ఝరాసంగం మండలాల్లోనూ మోస్తారు నుంచి భారీ వర్షం పడింది.

# మంత్రి కోమటిరెడ్డిపై బిఆర్ఎస్ హక్కుల నోటీస్

/హైదరాబాద్,మార్చి22: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

## రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టుల మంజూరు

- పోస్టులను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసిన ఆర్థికశాఖ

/హైదరాబాద్,మార్చి22: గ్రామ పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు (జిపిఓలను) మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఈ పోస్టులను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ విఆర్ఓలు, మాజీ విఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకొని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. త్వరలోనే ఈ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది.ఇటీవల కేబినెట్ భేటీలో ఈ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. గతంలో విఆర్ఓలుగా పనిచేసి ప్రస్తుతం పలు శాఖల్లో ఉన్న 6 వేల మందిని గ్రామపంచాయతీ పాలనా అధికారులుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. అదనంగా మరో 4 వేల పోస్టులకు ప్రభుత్వం దరఖాస్తులను తీసుకోనుంది. ఉగాది తర్వాత 50 వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. **సిఎం రేవంత్‌కు, రెవెన్యూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు:** లచ్చిరెడ్డి 10,954 జిపిఓ పోస్టులను మంజూరు చేసినందుకు సిఎం రేవంత్‌కు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జేఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రెవెన్యూ జేఏసీ కృషి ఫలితంగానే రాష్ట్రంలో 10,954 గ్రామ పాలన అధికారుల(జీపీఓ) పోస్టులు మంజూరు అయ్యాయని చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో సిఎం

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

రూపంలో కేంద్రా నికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా, రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకు వస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపా ను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నా మని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

# సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకు ంది. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరా డాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతు బంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు.బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటి సిఎం
- రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



/హైదరాబాద్,మార్చి22: దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,మార్చి22: కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని ఛ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను

# కాంగ్రెస్ కూడా ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారింది

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోకముందే మాట్లాడడం మంచిపద్ధతి కాదని, ఇలా మాట్లాడకుండా కేంద్రం విధి విధానాలు ప్రకటించినప్పుడు మాట్లాడితే మంచిదని అన్నారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశం కోణంలో ఆలోచన చేయాలి తప్ప సంకుచిత ఆలోచన చేయవద్దని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని సభలైనా పెట్టుకోవచ్చునని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రచారాలను నమ్మి సమావేశం నిర్వహించడం సరికాదని హితవు పలికారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఇలానే కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసి ఇప్పుడు కుప్పకూలి పోయిందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారంటూ అబద్ధపు ప్రచారాలు చేశారని గుర్తు చేశారు. ఆ శక్తి ఎవరికీ లేదు సాధ్యం కాదని తెలిసినా కూడా మోసకారులు, అబద్ధాల కోరులు ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తారనడానికి ఆ ఒక్క ఉదాహరణ చాలని ఈటల తెలిపారు. సీట్లు తగ్గుతాయనిది కూడా అలాంటి ప్రచారమేనని స్పష్టం చేశారు. గొప్ప రాష్ట్రంగా ఉన్న కర్ణాటకని కాంగ్రెస్ ఖతం పట్టించిందని అన్నారు. ఇలా రాష్ట్రాలను దిగజార్చి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసి అప్పులు పుట్టని రాష్ట్రాలుగా చేశారని ఎద్దేవా చేశారు.

# మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు- చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ-కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

# దాడులకు పాల్పడిన వారి నుంచే నష్టపరిహారం వసూలు

- నాగపూర్ అల్లర్లపై సమీక్షలో సిఎం ఫడ్నవీస్ వెల్లడి



ముంబై,మార్చి22: మహారాష్ట్రలోని నాగపూర్ లో మార్చి 17న చెలరేగిన అల్లర్లలో పెద్దఎత్తున ఆస్తినష్టం, రాళ్లదాడులు, వాహనాలకు నిప్పుపెట్టిన ఘటనలపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఘాటుగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ సమక్షంలో పోలీసు ఉన్నతాధికారులతో జరిపిన సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హింసకు కారణమైన వారి నుంచి ఆస్తి నష్టం మొత్తాన్ని వసూలు చేస్తామని చెప్పారు. వారు డబ్బులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయిస్తామన్నారు. హింసాకాండ ఘటనల్లో పోలీసులపై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో రికార్డులను విశ్లేషించి 104 మంది నిందితులను గుర్తించామని, 92 మందిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. వీరిలో 12 మంది మైనర్లు కూడా ఉన్నారని చెప్పారు. 1992 తర్వాత ఇలాంటి ఘటనలేవీ చోటు- చేసుకోలేదనీ, పోలీసులపై దాడికి దిగిన వారినెవ్వరినీ విడిచిపెట్టమని చెప్పారు. అల్లర్లు చెలరేగిన 4-4.5 గంటల్లోనే పోలీసులు పరిస్థితిని అదుపు చేశారని, అయితే డీసీపీ స్థాయి అధికారితో సహా పలువురు పోలీసులు గాయపడ్డారని తెలిపారు.అల్లర్లలో బంగ్లాదేశీయుల హస్తం ఉందా అనే విషయంపై అడిగినప్పుడు, ప్రస్తుతం దీనీపై ఏమీ చెప్పలేమని, దర్యాప్తు కొనసాగుతోందని ఫడ్నవిస్ తెలిపారు. దీని వెనుక ఎవరు ఉన్నా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

- తొలిసారి ఛత్తీస్‌ఘడ్ రచయితకు అవార్డు



న్యూఢిల్లీ,మార్చి22: ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. 88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని

# వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,








**వరంగల్ జిల్లా** :కార్యదర్శి యం.సాయి కుమార్ సూచనల మేరకు వరంగల్ జిల్లా మొదటి మరియు మూడవ అదనపు జూనియర్ న్యాయమూర్తులు నందికొండ రితిక, హారిక ఆటోనగర్ లో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో (యం.జి.యం. ఎదురుగా) భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో న్యాయమూర్తి హారిక మాట్లాడుతూ " కార్మికుల సంక్షేమానికి కార్మికుల లబ్ధి కొరకు ఈ చట్టం ప్రవేశపెట్టబడినది అని తెలిపారు. కార్మిక చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండని మరియు 60 సంవత్సరాలు దాటిన నిర్మాణ కార్మికులు పనులలో ఉండరాదని తెలిపారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులు మరియు వేరే ఇతర కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డును పొంది ఉండాలని తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్నట్లయితేనే సదరు సంక్షేమ పథకాల లబ్ధి పొందుటకు అర్హులుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు వర్తించే వివాహ బహుమతి పథకం, ప్రసూతి లబ్ధి పథకం, ప్రాణాంతక ప్రమాదాల లబ్ధి పథకం, ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్థిక సహాయాన్ని అందించే పథకం, సాధారణ మరణ లబ్ధి పథకం మరియు జాతీయ పింఛను పథకం సంక్షేమ పథకం మొదలగు పథకాల గురించి కార్మికులకు వివరంగా తెలిపారు. లేబర్ కార్డు జాపృత, లేదా సంక్షేమ పథకాల జాపృత ఎదుర్కొంటున్నట్లయితే న్యాయ సేవాధికార సంస్థలకు తెలియజేసి, సత్వర న్యాయం పొందాల్సిందిగా సూచించారు.ఈ అవగాహన సదస్సులో వరంగల్ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జి.నారాయణస్వామి, ఎల్ అండ్ టి ప్రాజెక్ట్ మేనేజర్ సరవనన్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మికులకు లేబర్ కార్డులను న్యాయమూర్తుల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఇట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్.

# యువతకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ముస్తాక్ అహ్మద్



**రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ : హామీద్ షేక్**

**మిర్యాలగూడ 22 మార్చి,( న్యూస్ : 9 )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ యువతకు స్ఫూర్తి ప్రదాతని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ మరియు హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హామీద్ షేక్ కొనియాడారు.పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు.శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హామీద్ షేక్ పాల్గొన్నారు.అహ్మద్ యువతకు స్ఫూర్తి ప్రదాతని నల్లగొండ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని హామీద్ షేక్ కొనియాడారు.రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని,ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాసర్, నసీర్ తో పాటుగా పాల్గొన్నారు.

# ప్రజలకు సుస్థిరమైన పాలన సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే సాధ్యం




**-కె.యు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి**

**-ముగిసిన రాజనీతి శాస్త్ర విభాగపు రెండు రోజుల "జాతీయ సదస్సు"**




**వరంగల్ జిల్లా** : సమాజ సమిష్టి ప్రయోజనాలే ధ్యేయంగా, ప్రజలకు సుస్థిరమైన పాలన అందించడంలో సంకీర్ణ ప్రభుత్వాలు కీలకమని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి అన్నారు.శనివారం కాకతీయయూనివర్సిటీ సెనేట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు మరియు ప్రజాస్వామ్యం "అనే అంశంపై రెండు రోజులపాటు జరిగిన జాతీయ సెమినార్ ముగింపు కార్యక్రమం రాజనీతి శాస్త్ర విభాగాధిపతి సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి మాట్లాడుతూనేటి రాజకీయాలను శాస్త్రీయ దృక్పథంతో నిరంతరం అధ్యయనం చేయాల్సిన బాధ్యత రాజనీతి శాస్త్ర విభాగం పోషించాలని కోరారు. సంకీర్ణ రాజకీయాలు, ప్రభుత్వాలు బహుళ వర్గాల ప్రజల ఐక్యతకు ప్రతీకయే కాకుండా ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తాయని తెలిపారు.ఓయూ సోషల్ సైన్స్ మాజీ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ కే.శ్రీనివాసులు జాతీయ సెమినార్ ముగింపు కీలక ఉపన్యాసం చేస్తూ ఏక పార్టీ ప్రభుత్వంలో పాలన అధికారం కేంద్రీకరించబడుతుందని, సంకీర్ణ ప్రభుత్వంలో పాలన అధికారం వికేంద్రీకరించబడుతుందని దీంతో శాసన ,న్యాయ, కార్యనిర్వాహణ శాఖల అధికారాలకు రక్షణ ఉంటుందని తెలిపారు. ఏక కేంద్ర ప్రభుత్వల పాలనలో సిబిఐ ,ఈడి, ఎలక్షన్ కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలు కీలు బొమ్మలుగా మారే ప్రమాదం ఉందన్నారు. దేశంలో సంపద కొద్ది మంది పెట్టుబడిదారుల వద్ద కేంద్రీకరించబడిందని, అధికార వికేంద్రీకరణ అయినట్లు సంపద ప్రజల మధ్య వికేంద్రీకరణ కావాలన్నారు. లేకపోతే ఆర్థిక అసమానతలు పెరిగిపోయి భారతీయ సమాజం కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు.జాతీయ ,ప్రాంతీయ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు వారిని ఆత్మగౌరవంతో నిలబడి అభివృద్ధి వైపు తీసుకువెళ్లే విధంగా ఉండాలి కానీ వారిని శక్తిహీనులుగా మార్చే విధంగా ఉండొద్దన్నారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో పార్టీల మధ్య ఆరోగ్యకరమైన విమర్శ ,ప్రతి విమర్శలు ఉండాలి కానీ అన్‌పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి తీవ్రమైన నష్టకరమన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రత్యేక అతిథి కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, కే.యు.యు.జి.సి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జున రెడ్డి, మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి. లక్ష్మనణ్ లు పాల్గొని ప్రసంగించారు. ఉదయం జరిగిన సెషన్ లో వివిధ యూనివర్సిటీలకు సంబంధించిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పరిశోధన పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. వీరన్న నాయక్, డాక్టర్ హరిప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ , డాక్టర్ నాగరాజు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ సంజీవ్, డాక్టర్ విజయ్, డాక్టర్ సునీల్ ,డాక్టర్ భాగ్యమ్మ ,రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత, మార్చి 22, ప్రపంచ జల దినోత్సవం: ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారమని పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు శనివారం ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని క్రోసూరులో ఆయన మాట్లాడారు ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం అన్నారు మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరు కూడా అంతే అవసరం అన్నారు నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు అన్నారు అమూల్యమైన నీటి విలువను తెలుసుకోవడానికి నీటిని వృధా చేయకుండా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవం గా గుర్తించిందన్నారు నీరు మూడు రూపాలలో ఘన రూపము అంటే మంచు గడ్డల రూపంలోనూ, ద్రవరూపం, సముద్రాలు, నదులు, తటాకములు మొదలగునివి వాయు రూపంలో భూమండలంపై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది నీటితో జీవం అంకురించింది ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతుంది జీవవైవిధ్య పరిరక్షణ, జీవం జలంతో సాధ్యమవుతుంది ఇవన్నీ తెలిసిన నీటి వృధా చేయటం దారుణం నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేయటం సమంజసం కాదు నీటి సంరక్షణలో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవటం, వృధాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# ప్రాథమిక అంశాలపై నివేదికల సమర్పించాలి: జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లతో నిర్వహించనున్న కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రాధాన్య అంశాల నివేదికలను తక్షణం సమర్పించాలని కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలు నందు అన్ని విభాగాల జిల్లా అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన ప్రగతి, ప్రధాన సమస్యలను సీఎంకు వివరించేందుకు అవసరమైన సమా చారాన్ని సిద్ధం చేయాలన్నారు. రాబోయే మూడు నెలల్లో పంచాయతీ, మున్సి పల్, ఇరిగేషన్, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా విభాగం, వ్యవసాయ, మత్స్య, గృహ, విద్య, వైద్యారోగ్య , పరిశ్రమలు, డి ఆర్ డి ఏ, లీడ్ బ్యాంక్, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమ శాఖ, సేవా రంగాల శాఖలు తదితర శాఖల పరంగా నిర్వహించాల్సిన ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ టీ.బి వ్యాధి పట్ల శ్రద్ధ వహించండి: ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

## టీబీ రహిత భారత్ కు సహకరించండి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం ఈనెల 24వ తేదీ పురస్కరించుకొని పలనాడు జిల్లా క్రోసూరు మండలం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ శనివారం టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. టీబీ వ్యాధి యొక్క లక్షణాలు దగ్గు మాత్రమే టీబీ వ్యాధి లక్షణం కాదు తెమడతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడటం, అలసట, నీరసం, గతంలో ఏవైనా ఆరోగ్య సమస్యలు, రాత్రిపూట చమటలు, బరువు తగ్గటం, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు, ఏదైనా శరీర భాగంలో గుళ్ళలు, వాపు రావడం, ఛాతిలో నొప్పి, జ్వరం, పై వాటిలో ఏ లక్షణం కనిపించిన సమీపంలో ఆరోగ్య కార్యకర్తను గాని ఆశా కార్యకర్తలు గాని సంప్రదించవలెను. గత ఐదు సంవత్సరములలో టీబీ ని కలిగి ఉన్నవారు, టీబి వ్యాధి ఉన్నవారితో పరిచయం ఉన్నవారు, పొగ త్రాగేవారు, దగ్గుతో బాధపడుతున్న వారు, 60 ఏళ్ల వయసు పైబడిన వారు, పోషకాహార లోపం ఉన్న లక్షణాలు ఉన్నవారు కూడా టీబీ వ్యాధి ఉండవచ్చు అని అనుమానించాలి. టీబి వ్యాధి గూర్చిన సత్యాలు 1. టీబి గాలి ద్వారా మాత్రమే వ్యాపిస్తుంది 2. టీబీ వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స పూర్తిగా ఉచితం దగ్గు అంటే టిబి కాదు కానీ అది తీవ్రమైన లక్షణం. టీబి వ్యాధి గూర్చిన అసత్యాలు 1. రోగితో కరచాలనం చేయడం ద్వారా టీబి వ్యాధి వ్యాపిస్తుంది. 2. టీబి వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స చాలా ఖరీదైనది. 3. నాకు టీబి లేదు ఇది పేదల వ్యాధి. 4. నా దగ్గు సాధారణమైనది.ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ద్వారా టీబి నుండి జీవితాన్ని రక్షించుకోవచ్చు క్షయ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది...?క్షయ టీబి వ్యాధి సూక్ష్మ క్రిముల ద్వారా సంక్రమిస్తుంది రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, టీబి క్రిములు నోటి తుంపర్ల ద్వారా గాలిలోనికి వ్యాపిస్తాయి. ఈ తుంపర్లను ఆరోగ్యవంతులు పీల్చినప్పుడు ఆరోగ్యవంతులకు కూడా ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది. క్షయ వ్యాధి లక్షణాలు 1. రెండు వారాలకు మించి దగ్గు.2. సాయంత్రం పూట జ్వరం 3. ఆకలి మరియు బరువు తగ్గడం. 4. ఛాతిలో నొప్పి 5. దగ్గినప్పుడు రక్తం పడటం. క్షయ వ్యాధి చికిత్సా విధానం 1. ఆరు నెలలు క్రమం తప్పకుండా వ్యాధి తగ్గేవరకు క్షయ వ్యాధి మందులు వాడాలి. 2. క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు వాడు సమయంలో పౌష్టికాహార నిమిత్తము ప్రభుత్వం వారిచే 500 రూపాయలను ప్రతినెల ఉచితంగా రోగి యొక్క బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడును ఈ సేవలు అన్నియు పూర్తి ఉచితంగా పొందవచ్చును. టీబి వ్యాధి నిర్ధారణ ఎలా..? 1. అత్యాధునిక సాంకేతి కమిషన్ (సి. బి . నాట్) పరీక్ష ద్వారా 2. ట్రూ నాట్ మిషన్ పరీక్ష ద్వారా 3. మైక్రోస్కోపీ పరీక్ష కళ్లే పరీక్ష చేయడం ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చు. ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆసక్తి గలవారు ఎవరైనా నిశ్చయ మిత్రగా చేరి టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించవచ్చు.

# తపాలా శాఖ నూతన భవన శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న కేంద్రమంత్రి వర్యులు పెమ్మసాని గారు మరియు శాసన సభ్యులు కన్నా



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ లో తపాల శాఖకు చెందిన స్థలంలో 2.60 కోట్లతో నూతనంగా నిర్మించు. భవనానికి శంకుస్థాపన చేసిన. కేంద్ర కమ్యూనికేషన్స్ గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రివర్యులు. డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ .మరియు సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు. శ్రీ కన్నా లక్ష్మి నారాయణ మరియు తపాలా శాఖ అధికారులుకార్యక్రమం లో భాగంగా వెంకటేశ్వర గ్రాండ్ నందు తపాల శాఖ వారు నిర్వహించిన కార్యక్రమం నందు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మీటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రివర్యులు పెమ్మసాని మరియుశాసన సభ్యులు కన్నా.రఘురామ్ నగర్ నందు కేంద్ర సహాయ మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ మరియు శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అసంఘటిత కార్మికులకు 12 అంకెల గల ప్రత్యేక గుర్తింపు కార్డులు అర్హులకు పంపిణీ చేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం గడిచిన తొమ్మిది నెలల అభివృద్ధిని. ప్రజలకు అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ.తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి మన్నవ శారదా దేవి రచించిన. కూటమి పాలనలో"అభివృద్ధి సంక్షేమం" పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర కమ్యూనికేషన్స్ గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మరియు.సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మానవ సేవలో వాతావరణ శాస్త్ర సాంకేతిక విప్లవం

(23 మార్చి "ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం" సందర్భంగా) నేడు ప్రపంచవ్యాప్తంగా 75వ 'ప్రపంచ వాతావరణ శాస్త్ర సంస్థ' అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్న వేళ 2025 ఏడాదిని "ముందస్తు హెచ్చరికల వాతావరణశాస్త్ర సాంకేతికతలో గ్యాప్‌లను తగ్గించడం" అనే ఇతివృత్తం తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నాయి. తీవ్రమైన ప్రమాదకర వాతావరణ పరిస్థితులు ముందస్తు తెలుసుకోవడం వల్ల జరగనున్న ఆస్తి ప్రాణ నష్టాలను తగ్గించడానికి మానవాళికి సరైన సమయం దొరకడం, నష్ట నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతూ వస్తున్నది. వాతావరణ హెచ్చరికల రంగంలో వస్తున్న నూతన విప్లవాత్మక మార్పులను స్వాగతిస్తూ, మరింత ముందంజ వేయడానికి ప్రతి ఏట 23 మార్చిన "ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం" లేదా "వరల్డ్ మెటీరియొలాజికల్ డే" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. హరికేన్లు, అకాల వర్షాలు, కరువుకాటకాలు, మండుటెండలు, తుఫాన్లు, తీవ్రమైన గాలుల లాంటి వాతావరణ ప్రతికూల పరిస్థితులను ముందుగానే ఖచ్చితమైన అంచనాలతో పసిగట్టడంతో పాటు ఆయా ప్రాంతాల ప్రభుత్వాలు, ప్రజలను ముందస్తు హెచ్చరించడం నిరంతరం కొనసాగడానికి నవ్య వాతావరణ శాస్త్ర సాంకేతికతలు, ఏఐ టెక్నాలజీలను వినియోగించడం నేటి మానవాళికి వరంగా మారింది. విపత్తుల నష్ట నివారణ: గతంలో రేడియో లేదా ప్రభుత్వ యంత్రాంగాల ద్వారా వాతావరణ ప్రతికూలాల హెచ్చరికలు జరుగుతూ ఉండేవి. నేటి డిజిటల్ యుగంలో క్షణాల్లో హెచ్చరికల వార్తలు ప్రజల ముంగిట్లో ప్రత్యక్షం కావడంతో నష్ట నివారణ విజయవంతంగా జరుగుతున్నది. 2025 ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం ఇతివృత్తంగా "అన్ని కాలాలకు, అన్ని వర్గాల ప్రజలకు కొలతలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. 'మీటర్ కన్వెన్షన్' ఏర్పడి నేడు 150వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ ఈ ఇతివృత్తం అధిక ప్రాధాన్యతను సంచరించుకున్నది. నేడు పర్యావరణ కాలుష్యం కోరలు చాస్తున్న వేళ అకాల వర్ష వడగళ్లు, తీవ్రమైన రువుకాటకాలు, ఆకస్మిక పెను తుఫాన్లు మంచు వర్షాలు, అడవుల్లో కార్చిచ్చులు, అపరిమిత ఉష్ణోగ్రతలు లాంటి వాతావరణ మార్పులను ముందుగానే పసిగట్టి ప్రజలను చైతన్య పరచడం జరుగుతోంది. ప్రజల ప్రాణాలు కాపాడడం, జీవనోపాధులను పరిరక్షించడం, పౌరసమాజాన్ని అన్ని వేళ్ల జాగరూకతతో ఉంచడం, అత్యవసర సేవలను సిద్ధం చేయడం, విపత్తు నివారణ విభాగాలను సర్వ వేళల్లో సిద్ధంగా ఉంచడంలో ముందస్తు వాతావరణ హెచ్చరికలు తోడ్పడుతున్నాయి. ప్రతికూల వాతావరణ మార్పులకు విరుగుడు: నేటి ప్రపంచ దేశాల్లో దాదాపు 108 దేశాలు ఆధునిక వాతావరణ శాస్త్ర సాంకేతికతలను వినియోగిస్తున్నప్పటికీ అల్పాదాయ దేశాల్లో నేటికీ పరిస్థితులు భిన్నంగానే ఉన్నాయి. గత కొన్ని ఏళ్లలో దాదాపు 39 శాతం వరకు ముందస్తు హెచ్చరికల వ్యవస్థల్లో అభివృద్ధి సాఫధించడం గమనార్హం.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## లక్ష సేద్యపు నీటి కుంటల పనుల ప్రారంభోత్సవం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న లక్ష సేద్యపు నీటి కుంటల పనుల ప్రారంభోత్సవం చేయటం జరిగింది. భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కారంపూడి మండలం లో, కారంపూడి గ్రామపంచాయతీలో, సేద్యపు నీటి కుంటకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ఎంపిడిఓ , ఈఓ పిఆర్టి, ఏపీవో, ఈసీ, టి ఏ లు , కూలీలు పాల్గొన్నారు.

## ఫారం పాండ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ, జిల్లా కలెక్టర్

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో మరియు రొంపిచర్ల మండలం విప్పార్లపల్లి గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేద్యపు నీటికుంట(ఫారం పాండ్) శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, నరసరావుపేట ఆర్డిఓ, ఎమ్మార్వోలు, టీడీపీ,



జనసేన, బీజేపీ,కూటమి నేతలు, కార్యకర్తలు, రైతులు, ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు

## గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు, వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలతో మమేకమయ్యారు. ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై ఇచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులకు



సమస్యను పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు.

## అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫారాంపాండు నీటి కుంటలకు శ్రీకారం



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సంక్షేమం దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా విస్సన్నపేట మండలంలోని ప్రతి పంచాయితీకి ఫారాం పాండు నీటి కుంటలు ఒక్కటిగా ప్రారంభించటం జరిగింది అందులో భాగంగా ఈ రోజు తాతకుంట్ల పంచాయతీలోని గౌరంపాలెం గ్రామ పరిధిలో భూమి యజమాని మహబూబ్ తోటలో కూటమి నాయకులు ప్రభుత్వ అధికాంలు సమన్వయంతో పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి ఫారాంపా ండు కుంటలు తొవ్వకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చిన రత్నాలు, ఉపాధి హామీ పథకం ఏపిఓ అనురాధ,ఈసీ దాసు,టిఏ వరలక్ష్మి, ఎఫ్ఏ జయబాబు,కూటమి నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు(మాజీ ఏయంసి చైర్మన్),ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మురుగుల.ప్రసాద్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా కమలాకర్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాంబారు నాగలక్ష్మి,తెలుగుదేశం పార్టీ నాయకులు వెంపటి వేమన,మేశపాం నవీన్,దమ్మల పాటి మురళీ,తెలుగుదేశం పార్టీ యస్.సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొలేటి రంగారావు,దమ్మలపాటి సాంబశివరావు,మైనారిటీ నాయకులు ఫైజుల్లా, ఆఫీల్డ్ అసిస్టెంట్స్ అబ్బదాసరి విజయ్ కుమార్ మరియుగ్రామీణఉపాధిహామీపథకంపాల్గొన్నారు

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య.



**పాపన్నపేట,మార్చి,22,**
ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఊట్ల భువనేశ్వరి (33) గత కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. అదే విషయమై తరచూ ఇంట్లో బాధపడుతుండేది. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కాసేపటికి ఇంట్లోకి వచ్చిన కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం అంబులెన్సులో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుడు పరీక్షించి



అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్తతోపాటు ఇద్దరు కుమారులున్నారు. తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యాటక అభివృద్ధికి కృషి చేయండి

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యేఆది శ్రీనివాస్.

**వార్తలు ప్రతినిధి వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పర్యాటక అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి శనివారంపలు అభివృద్ధి సూచనలు తీసుకెళ్లారు.మిడ్ మానేరు%-%బోటింగ్ మరియు పర్యాటక కేంద్రంగా అభివృద్ధిరాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు జలాశయాన్ని పూర్తిస్థాయిలో బోటింగ్ మరియు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. జిల్లాలోని ప్రధాన ప్రదేశాల్లో ఒకటైన మిడ్ మానేరు,అనేక మంది పర్యాటకులను ఆకర్షించేలా మార్పులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.నాంపల్లి గుట్ట,రోప్ వే మరియు పర్యాటక అభివృద్ధిప్రముఖ పవిత్ర స్థలమైన నాంపల్లి గుట్టపై రోప్ వే ఏర్పాటు చేసి, ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రోప్ వే ఏర్పాటుతో భక్తులకు సులభంగా దర్శన భాగ్యం కలిగే అవకాశం ఉండటంతో పాటు, పర్యాటక అభివృద్ధికి బలమైన ప్రోత్సాహం



లభించనుంది.హరిత హోటల్‌ల పూర్తి మరియు ఆధునికీకరణపెండింగ్‌లో ఉన్న హరిత హోటళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేకంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థాన స్థలంలో నడుస్తున్న హరిత హోటల్‌ను ఆధునికీకరించి మెరుగైన వసతులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనుబంధ దేవాలయాల అభివృద్ధివేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలను మరింత అందంగా అభివృద్ధి చేయడంతో పాటు అనుబంధ దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా,మామిడిపల్లి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం,సనుగుల శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయం,రుద్రంగి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం,పోతారం లోని శ్రీ లొంగరామేశ్వర స్వామి ఆలయం,నాగారం శ్రీ సీతారామ ఆలయం, మన్నె గూడెం,భీమారంతో పాటు వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ఇతర గుట్టలపై వెలసిన దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మరియు భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రతిపాదనలన్నీ త్వరలో అమలులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ మంత్రికి ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు..

## పేదలకు ఆసరాగా హిరా ఫౌండేషన్ కరీంనగర్ సేవలు








**పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు సరకుల పంపిణీ గ్రామాల్లో మసీదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన పేద విద్యార్థులకు విద్యాభ్యాసం, ఉచిత వసతిచైర్మన్ షేక్ అబూబకర్ ఖాలీద్ తోపాటు పలువురు దాతల ఆర్థిక మద్దతుహిరా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తీ ఖియాస్ మొహియుద్దీన్ వెల్లడి**

**కరీంనగర్, మార్చి 22:-**పేదలకు ఆర్థిక చేయూతనం దిస్తూ, వారి ముఖాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తోంది హిరా ఫౌండేషన్ కరీంనగర్.. ముస్లింలు అత్యంత పర్వదినంగా భావించే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆ నెలంతా పండగలా భావిస్తారు. కానీ తామున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కరోజు పండుగ జరుపుకోవడమే కష్టంగా భావించే పేద వర్గాలకు రంజాన్ మాసానికి సరిపడా నిత్యావసర వస్తువులను అందించి వారి ముఖాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ సంస్థ... ముఖ్యంగా గ్రామీణ ప్రాం తాల్లోని పేద కుటుంబాలకు ఆసరగా నిలుస్తూ గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు, ఇప్పటికే ఉన్న మసీదుల్లో మంచినీరు తదితర మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటునందిస్తోంది. సంస్థ స్థాపించిన 19 సంవత్సరాలుగా హిరా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు, ఫౌండేషన్ చైర్మన్ షేఖ్ అబూ బకర్ ఖాలీద్ తో పాటు పలువురు దాతలు ఆర్థిక సాయం అందిస్తూ తోడ్పాటు నందిస్తున్నట్లు ట్రస్టీ ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ తెలిపారు. రంజాన్ మాసంలో :నిరుపేదలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసంలో పేద కుటుంబాల వారికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందిస్తున్నారు. 2005లో సంస్థ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు గత 19 సంవత్సరాల్లో ఏటా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 2 వేల కుటుంబాలకు చేయూ తనందిస్తున్నారు .మస్జిద్లలో మౌలిక వసతుల కల్పన ప్రతి రంజాన్ మాసం పురస్కరంచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని మసీదుల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. మసీదులే లేని గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పనిచేసే ఇమామ్లకు వేతనాలందిస్తున్నారు.వింతంతు, దివ్యాంగులకు పింఛన్లు: గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద వర్గాలకు చెందిన వితంతువులు, దివ్యాంగులతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలను గుర్తించి నెల, నెలా కొంత మొత్తాన్ని వారికి పింఛన్లుగా అందించి వారికి ఆర్థిక చేయూత నందిస్తూ అండగా నిలుస్తున్నారు.ఉచిత విద్య, వసతి: గ్రామీణ ప్రాంతా ల్లో నివసించే పేద కుటుంబాలకు చెందిన బాలబాలికలతో పాటు, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద కుటుం బాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్య నందిస్తు న్నారు. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి యువతకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పిస్తున్నారు. బాలబాలికలకు విద్యతో పాటు అవసరమైన వారికి ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నారు.జకాత్ ద్వారా ఆర్థిక వెసులుబాటు:రంజాన్ సందర్భంగా సంపన్న కుటుంబాల వారు జకాత్ పాటిస్తారు. జకాత్ అంటే తాము సంపాదించిన దాంట్లో రెం దున్నర శాతం పేద వర్గాలకు ఖర్చు చేయాలి. ఇలా జకాత్ ద్వారా ఏటా సంస్థకు కొంత నిధులు వస్తాయని, హిరా సంస్థ చైర్మన్ సహా పలువురు దాతలు సంస్థ నిర్వహణకు ఇతోధికంగా ఆర్థిక సాయం అందిస్తున్నారని మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ తెలిపారు.

## జనగామ తరలి వెళ్లిన సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా నేతలు

**కరీంనగర్, మార్చి 22:-** జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా నామకరణం చేయాలని గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తలబెట్టిన నిరాహార దీక్షకు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరఫున రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి గౌడ సంఘం నాయకులు తరలి వెళ్లారు. జనగామ జిల్లాలో జరిగిన ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలో భాగంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన గీతా కార్మికులకు పది లక్షల ఎక్స్గ్రేషియా వెంటనే అమలు చేసి ,గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా విడుదల చేసి, తాడిచెట్టు ప్రమాద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి అందించిన గీతా కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం కింద వచ్చే



మొత్తాన్ని , గాయపడ్డ వారికి రూ. 15000 ,అదేవిధంగా మరణించేవారికి వచ్చే 25 వేల రూపాయల కార్యక్రమాన్ని పునరుద్ధరించి గీతా కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గ్రామాల్లో బెల్ట్ షాపులు త్వరలో నిషేధించి గీతా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఏప్రిల్ 2 సర్వాయి పాపన్న వర్ధంతి లోపు సర్వాయి పాపన్న జిల్లా ప్రకటించకుంటే గౌడ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామన్నారు. .ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెడగొని బుచ్చయ్య గౌడ్ , రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కోల నర్సగౌడ్ ,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారద గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లందుల అంజిబాబు గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లర్ల కొమురయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సదానంద గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు బత్తిని నాగమణి గౌడ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గండి మమత గౌడ్ పెద్దపల్లి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు భూషణవేన అఖిలేష్ గౌడ్ జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా కార్యదర్శి రావుల రాజు గౌడ్ జిల్లా నాయకులు పంజాల రవి గౌడ్ పాల్గొని ఒకరోజు దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దీక్ష నిర్వాహకులు అంబాల నారాయణ గౌడ్ సంక్షేమ సంఘం నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేయించారు..

## రక్తదానం మహోన్నత కార్యం

**రక్తదానంతో ఆపదలో ఉన్న రోగులను రక్షించుకుందాం.. ప్రాణాలు కాపాడుదాం రక్తదాన శిబిర బ్రోచర్ ఆవిష్కరణలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ .**

**కరీంనగర్, మార్చి 22:-** ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం ఎంతో అవసరమని, రక్తదానం మహోన్నత కార్యమని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్ ,రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ ను శనివారం రోజున కరీంనగర్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువత ను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశభక్తి, ప్రజల పట్ల గౌరవం , పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని, ఆ గుణముతోటే వాళ్లు మహా పురుషులయ్యారన్నారు.కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను పొందడం లేదని, చెడు నాగరికతకు చెడు అలవాట్లకు, బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



యువత పెడదారిన పడకుండా మంచి లక్ష్యంతో , ఆలోచనలతో ముందు కొనసాగాలన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి కార్యాన్ని తలపెట్టి ముందు కొనసాగుతు నీఫా ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిర ప్రోగ్రాంలను యువత సక్సెస్ చేయాలన్నారు . ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని, తల సేమియా చిన్నారులను ఆపదలో ఉన్నటువంటి బాధపడుతున్నటువంటి అనేకమంది రోగులను నేడు



రక్షించుకోవాల్సిన అవసరం ఉందని , అందుకే రక్తదానంతో వారికి ప్రాణ బిక్షపెట్టండన్నారు . దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేటువంటి నినాదంతో ముందుకెల్లి , మన కుటుంబాలు రక్షించుకొని, ఇతర కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాలని , ఇది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో 60 మంది యువత దానం చేశారు. ఇట్టి ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి , ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు, మాజీ కార్పొరేటర్ నిఫా రాష్ట్ర సెక్రటరీ కొలగాని శ్రీనివాస్ , కరీంనగర్ జిల్లా నిఫా అధ్యక్షులు శ్రీ గొల్ల తిరుపతి పాల్గొన్నారు.

## జగన్.. ఈ విషయం తెలుసుకో నారా లోకేష్



**అమరావతి :**ఏపీ మంత్రి నారా లోకేష్ వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అనుసరిం చాల్సిన అవసరం ఉందని తెలిపారు. తాము ఇదే విధానాన్ని అనుసరిస్తున్నామని నారా లోకేష్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం బకాయిపెట్టిన సొమ్ములను ఆయా ఉద్యోగులు, విద్యార్థులకు చెల్లిస్తున్నామని చెప్పారు. అంతేకాదు.. ఆయా కార్యక్ర మాలను కూడా అమలు చేస్తున్నామన్నారు.తాజాగా ఏపీ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను రూ.600 కోట్లను విడుదల చేసింది. ఈ సొమ్ములు.. జగన్ హయాంలో చెల్లించాల్సి ఉందని.. కానీ, ఆయన చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసి వెళ్లిపోయారని.. కానీ, తాము విద్యార్థులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ఆర్థిక ఇబ్బందు లు ఉన్నప్పటికీ.. బకాయి నిధులు విడుదల చేసినట్టు మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలను కూడా ఇస్తున్నామన్నారు.కానీ, జగన్ అధికారం చేపట్టిన తర్వాత.. గత టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అన్ని పనులను నిలిపి వేశారని లోకేష్ గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నిర్మించారన్న కారణంగా రూ.9 కోట్ల విలువైన ప్రజాభవన్‌ను నేల మట్టం చేశారని, రాజధాని అమరావతిని నిలిపివేసి.. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారని గుర్తు చేశారు. అంతేకాదు.. చంద్రబాబు హయాంలో నియమితులైన ఏపీపీఎస్సీ చైర్మన్ సహా అనేక మందిని బలవంతంగా పంపించేశారని గుర్తు చేశారు.కానీ, ఒక ప్రభుత్వం.. గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను కొనసాగించాలని లోకేష్ సూచించా రు. అది రాజ్యాంగ ధర్మమని, ప్రజాస్వామ్య స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ విషయాలను జగన్ తెలుసుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. జగన్ వంటి నిరంకుశ మనస్తత్వం.. ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదక రమని లోకేష్ చెప్పారు. అయినా.. వాస్తవాలు తెలుసుకుంటారని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ శాఖలో 10,954 ఉద్యోగాలు

**హైదరాబాద్ :**తెలంగాణ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. గ్రామ పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర రెవన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారిక పోస్టులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని ఈ నియామకాలను చేపట్టనున్నారు. త్వరలోనే నియామక ప్రక్రియ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. అయితే ఇటీవల కేబినెట్ సమావేశంలో ఈ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కేబినెట్ నిర్ణయం మేరకు జీపీవో పేరుతో 10,954 పోస్టుల భర్తీకి ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుండగా.. గతంలో వీఆర్వోలుగా పని చేసి ప్రస్తుతం వివిధ శాఖల్లో ఉన్న 6 వేల మందిని జీపీవోలుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అదనంగా 4వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా.. ఉగాదిన నుంచి అన్ని శాఖల్లో ఖాళీల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. మొత్తం 61,579 పోస్టుల జాబితాను సిద్ధం చేసిన సర్కారు.. ఉగాది తర్వాత వారం లేదా పది రోజుల్లో 55 వేలకు పైగా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 58, 868 పోస్టులను భర్తీ చేసింది.

## మార్నింగ్ వాకింగ్‌కి వెళ్లి.. ఇక తిరిగి రాని లోకాలకు అడిషనల్ డీసీపీ




**హైదరాబాద్ :**మరణం అనేది ఎప్పుడు ఏ రూపానా వస్తుందో చెప్పలేం. అనారోగ్యం కావొచ్చు, ఊహించని ప్రమాదం కావొచ్చు ఎలా సంభవిస్తుందో ఎవరూ చెప్పలేరు. వీటిలో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు కూడా ప్రజలను భయాందోళనకు గురి చేస్తు న్నాయి. ఓవర్ స్పీడ్, అజాగ్రత్త కారణంగా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ పరిస్థితుల్లో వాహణదారులే కాకుండా.. పలుమార్లు సామాన్యులు సైతం ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ తరహా ఘటనే హైదరాబాద్ లోని హయత్ నగర్ లో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తెలంగాణ డీజీపీ ఆఫీసులో అడిషనల్ డీసీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బాబ్జీ ప్రాణాలు కోల్పోయారు. లక్ష్మారెడ్డి పాలెం వద్ద ఆయన ఈరోజు తెల్లవారుజామున మార్నింగ్ వాకింగ్ చేస్తుండగా.. ఆర్టీసీ బస్సు బలంగా ఢీ కొట్టడంతో ఈ విషాదం జరిగినట్టు తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందగా.. ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.మరోవైపు ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.బాబ్జీ మరణంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల పోలీసు ఉన్నతాధికారులు సంతాపం తెలియజేస్తున్నారు.

## ఏపీకి తీవ్ర హెచ్చరిక

**అమరావతి :**మండుతున్న ఎండల్లో రాష్ట్ర ప్రజలకు చల్లటి శుభవార్తను అమరావతి వాతావరణశాఖ వినిపించింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అలాగే గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, తీర ప్రాంతాల్లో నివసించేవారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ తరహా వాతావరణం ఈ నెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉంది. దీంతో ప్రజలు హమ్మయ్య అనుకుంటున్నారు. కొద్దిరోజులుగా ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలకు ఈ వార్తతో వర్షం కురవకుండానే వారిపై చల్లటి జల్లులు పడినట్లైంది.బలహీనపడిన ద్రోణిబంగాళాఖాతంలో ఒడిసా రాష్ట్రం నుంచి దక్షిణ విదర్భ వరకు ద్రోణి ఏర్పడింది. చత్తీస్ గడ్ వరకు విస్తరించిన ఈ ద్రోణి బలహీనపడింది. దీంతో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావం వల్లే నాలుగు రోజులపాటు ఏపీలో వర్షాలతోపాటు చల్లటి వాతావరణం నెలకొననుంది. రాయలసీమలో తేలికపాటి నుంచి సాధారణ వర్షాలు కురుస్తాయి. దక్షిణ



కోస్తాలో మోస్తరు వానలు, ఉరుములు, పిడుగులు పడతాయి. ఉత్తర కోస్తాలో మోస్తరు వర్షాలతోపాటు తేలికపాటి జల్లులు పడతాయి. ఏపీతో పాటు తెలంగాణలో కూడా వర్షాలు పడుతున్నాయి. శు క్రవారం రాత్రి హైదరాబాద్ నగరంలో ఉరుములు, మెరుపులతో భారీ వాన కురిసింది. 23వ తేదీ వరకు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.రెండు రాష్ట్రాల్లోను వేసవికాలం రాకుండానే మార్చి నెలలో ఎండలు మండిపోతుండటంతోపాటు కొన్ని ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తున్నాయి. ప్రస్తుతం వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో 40.9, 40.6 డిగ్రీల చొప్పున అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతింటాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈదురు గాలులకు కాపుకొచ్చిన దశలో మామిడికాయలు రాలిపోయాయి. అలాగే విత్తనాలు వేసి పంట మొలకెత్తే సమయంలో ఈ నెలాఖరు వరకు వానలు పడతాయని వాతావరణ కేంద్రం వ్యక్తం చేస్తున్నారు.

## భారతీయ విద్యార్థులు అమెరికాలో నేర్వాల్సింది ఇదే



**అమెరికా :**తిన్నింటివాసాలు ఎప్పుడూ లెక్కబెట్టొద్దంటారు.. ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా ఆ దేశం అడుగుజాడల్లోనే నడవాలి. అమెరికాలో భారతీయ నిబంధనలు పాటిస్తామని.. సంప్రదాయాలు ఆచరిస్తామంటే కుదరదు.. స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఉండే అగ్రరాజ్యంలో ఇప్పుడు అధికారం మారడంతో అంతే నిబంధనలు కఠినతరమయ్యాయి. అమెరికాలో ఇండియన్ లా ఉంటామంటే కుదరదు.. అమెరికాలో అమెరికన్ లాగా ఉంటేనే మనగుడ సాగించగలం.. ముఖ్యంగా చదువుకోవడానికి అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులు ఇది పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
అమెరికాలోని భారతీయ విద్యార్థులు ఆ దేశ చట్టాలకు కట్టుబడి ఉండాలని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం స్పష్టం చేసింది. ఇటీవల ఇద్దరు భారతీయ విద్యార్థుల వీసాలు రద్దు చేయబడిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ చేయబడ్డాయి. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా అమెరికాలోని భారతీయ రాయబార కార్యాలయం , కాన్సులేట్ కార్యాలయాలు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసా , వలస విధానాలకు సంబంధించిన నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల యొక్క ప్రత్యేక హక్కు అని, వాటిని గౌరవించడం , పాటించడం విద్యార్థుల బాధ్యత అని పేర్కొంది.వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో పోస్ట్-డాక్టోరల్ పరిశోధకుడిగా ఉన్న బదర్‌ఖాన్ సూరి, హమాస్‌కు మద్దతుగా విశ్వవిద్యాలయంలో ప్రచారం చేస్తున్నాడని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికారులు ఆరోపించారు. దీని ఫలితంగా అతని వీసా రద్దు చేయబడింది. గత సోమవారం వర్జీనియాలోని అతని నివాసం నుండి అదుపులోకి తీసుకోబడ్డాడు. అయితే, వర్జీనియా కోర్టు అతనికి తాత్కాలిక ఉపశమనం కలిగించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అతని బహిష్కరణను నిలిపివేసింది.మరో ఘటనలో పాలస్తీనాకు అనుకూలంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్నందుకు రంజని శ్రీనివాసన్ అనే భారతీయ విద్యార్థిని వీసా కూడా రద్దు చేయబడింది. ఆమె కార్యకలాపాలు తీవ్రవాద సంస్థ హమాస్‌కు మద్దతుగా ఉన్నాయని అమెరికా పేర్కొంది. ఈ నెల 5న వీసా రద్దు కావడంతో ఆమె స్వయంగా అమెరికాను విడిచి వెళ్లిపోయింది.ఈ వరుస పరిణామాలపై భారత ప్రభుత్వం స్పందించింది. విదేశాంగ శాఖ కార్యదర్శి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, ఇద్దరు విద్యార్థులు కూడా సహాయం కోసం అమెరికాలోని భారతీయ దౌత్య కార్యాలయాలను సంప్రదించలేదని తెలిపారు."భారతదేశానికి విదేశీ పౌరులు వచ్చినప్పుడు, వారు మన చట్టాలు , నిబంధనలకు కట్టుబడి ఉండాలని మేము ఆశిస్తాము. అదేవిధంగా భారతీయ పౌరులు విదేశాలలో ఉన్నప్పుడు, వారు అక్కడి చట్టాలు.. నిబంధనలను పాటించాలి" అని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల కళాశాలలు, పాఠశాలలు , విశ్వవిద్యాలయాలను ఉద్దేశించి ట్రంప్ చేసిన హెచ్చరికలను కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. చట్టవిరుద్ధ నిరసనలను అనుమతించే విద్యా సంస్థలకు ఫెడరల్ నిధులను నిలిపివేస్తామని, ఆందోళనకారులను జైలుకు లేదా వారి స్వదేశానికి పంపిస్తామని ఆయన హెచ్చరించారు. అమెరికన్ విద్యార్థులైతే ఆయన పేర్కొన్నారు.

# స్టాలిన్ సమక్షంలో వారిద్దరూ ఒకటయ్యారు..



**హైదరాబాద్:** డీలిమిటేషన్ విషయంలో మోదీ ప్రభుత్వంపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. ఇవాళ(శనివారం)ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ , స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అన్ని ప్రాంతాలకు, అన్నివ ర్గాలకు మోదీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని చెప్పారు. దక్షిణ భారతదేశానికి ఎక్కడ? అన్యాయం జరగదని స్పష్టం చేశారు. దక్షిణ భారత అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. దక్షిణ భారతదేశానికి సంబంధించి విపక్షాల సర్టిఫికెట్? అవసరం లేదని కిషన్‌రెడ్డి చెప్పారు.అన్ని ప్రాంతాలకు బీజేపీ సమన్యాయం చేస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్‌కు దురద పుడితే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీమంత్రి కేటీఆర్ వెళ్లి గొకుతున్నారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే విపక్షాల నేతలు లేని పోని హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. తమ స్వార్థ రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వం మీద బురద జల్లుతున్నారని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.రేవంత్ , బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం: ఏలేటి మహేశ్వర రెడ్డి
సీఎం రేవంత్‌రెడ్డితో మాజీ మంత్రి హరీష్‌రావు భేటీ తర్వాతే కేటీఆర్ చెన్నై వెళ్లారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి విమర్శించారు. చెన్నై సమావేశం తర్వాత రేవంత్, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం బయట పడిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఇండియా కూటమిలో లేదు.. అయిన చెన్నై ఎందుకు వెళ్లారని నిలదీశారు. ఇండియా కూటమిలో బీఆర్ఎస్ కలుస్తుందా అని ప్రశ్నించారు. మరెందుకు కేటీఆర్ అఖిలపక్షం మీటింగ్‌కు వెళ్లారని నిలదీశారు. బీఆర్ఎస్ అవినీతిని వంద రోజుల్లో బయటపెడతానని సీఎం రేవంత్ చెప్పారని అన్నారు. 15 నెలలు గడుస్తున్నా బీఆర్ఎస్ అవినీతిని సీఎం రేవంత్ ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు.
ఈ మీటింగ్‌తో రెండు పార్టీల మధ్య రహస్య ఒప్పందం కుదిరిందనే అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయని ఏలేటి మహేశ్వర రెడ్డి విమర్శించారు.

# అమెరికా ఆరోతరం ఫైటర్ జెట్... మైండ్ బ్లోయింగ్ అంట



**అమెరికా :**ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ అత్యాధునికమైన ఐదో తరం ఫైటర్ జెట్లను అభివృద్ధి చేయడం లేదా వాటిని తమ సైనిక బలగాల్లో చేర్చుకోవడంపై దృష్టి సారించాయి. అయితే ఈ సమయంలో అమెరికా ఒక అడుగు ముందుకేసి నేరుగా ఆరో తరం ఫైటర్ జెట్ అభివృద్ధిపై దృష్టి సారించడం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానంలో తమ ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు అమెరికా చేస్తున్న ఈ ప్రయత్నం భవిష్యత్తులో వైమానిక యుద్ధరంగంలో పెను మార్పులకు నాంది పలికే అవకాశం ఉంది.
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యుద్ధవిమానాన్ని రూపొందించే బాధ్యతను ప్రముఖ విమానయాన సంస్థ బోయింగ్ కు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రపంచంలో మరే విమానం కూడా దరిదాపుల్లోకి రాని విధంగా మా ఫైటర్ జెట్ ఉంటుంది. దీనికి ఎఫ్-47 అని పేరు పెట్టాం. ఇప్పటికే ఐదేళు _గా దీని ప్రయోగాత్మక నమూనాని రహస్యంగా పరీక్షిస్తున్నాం" అని సంచలన ప్రకటన చేశారు. ట్రంప్ చేసిన ఈ ప్రకటన ప్రపంచ దేశాలన్నింటినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఐదో తరం యుద్ధవిమానాల గురించే ఇంకా చర్చిస్తున్న తరుణంలో అమెరికా ఏకంగా ఆరో తరం విమానాన్ని అభివృద్ధి చేస్తూ రహస్యంగా పరీక్షించడం నిజంగానే ఊహించని పరిణామం.-అసాధారణమైన శక్తి సామర్థ్యాలతో ఎఫ్-47.?అమెరికా అభివృద్ధి చేస్తున్న ఈ ఎఫ్-47 ఫైటర్ జెట్ ఎలాంటి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంటుందనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. అయితే నిపుణులు మాత్రం ఇది ప్రస్తుతం ఉన్న ఐదో తరం విమానాల కంటే ఎన్నో రెట్లు శక్తిమంతమైనదిగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇందులో లేజర్ ఆయుధాలు, అత్యాధునిక రాడార్ వ్యవస్థలు, శత్రువుల రాడార్లకు చిక్కని స్టెల్త్ టెక్నాలజీ మరింత మెరుగుపరచబడి ఉండవచ్చని భావిస్తున్నారు. అంతేకాకుండా ఇది మానవ రహితంగా కూడా పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉండే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఐదో తరం ఫైటర్ జెట్లు ఇప్పటికే అత్యంత వేగంగా దూసుకుపోతూ శత్రువుల కళ్లు గప్పి దాడులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. మరి ఆరో తరం ఫైటర్ జెట్ ఎలాంటి విప్లవాత్మక మార్పులను తీసుకురానుందో ఊహించడం కూడా కష్టమే. బహుశా ఇది శత్రుదేశాల గగనతలంలోకి చొచ్చుకెళ్లి సమాచారాన్ని సేకరించడం, సైబర్ దాడులు చేయడం, క్షిపణులను నేలకూల్చడం వంటి అనేక రకాల విధులను నిర్వర్తించగలదు.- ప్రపంచ ఆయుధ పోటీలో కొత్త శకం:అమెరికా ఆరో తరం ఫైటర్ జెట్ అభివృద్ధి ప్రపంచ ఆయుధ పోటీలో ఒక కొత్త శకానికి నాంది పలికే అవకాశం ఉంది. ఇప్పటికే రష్యా, చైనా వంటి దేశాలు కూడా ఐదో తరం యుద్ధవిమానాలను అభివృద్ధి చేయడంలో పోటీ పడుతున్నాయి. ఈ తరుణంలో అమెరికా ఒక అడుగు ముందుకేయడం మిగిలిన దేశాలకు ఒక సవాలుగా మారనుంది. ఒకవేళ ఎఫ్-47 నిజంగానే ట్రంప్ చెప్పినంత శక్తివంతమైనది అయితే భవిష్యత్తులో వైమానిక ఆధిపత్యం కోసం దేశాల మధ్య తీవ్రమైన పోటీ నెలకొనే అవకాశం ఉంది.అయితే, ఆరో తరం ఫైటర్ జెట్ అభివృద్ధి అంత సులువుగా జరిగే ప్రక్రియ కాదు. దీనికి భారీగా నిధులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిష్ణాతులైన శాస్త్రవేత్తలు అవసరం. అమెరికా ఇప్పటికే ఐదేళు _గా దీనిపై రహస్యంగా చేసుకోవచ్చు.

## ఇలా చేస్తే.. లిఫ్ట్ ప్రమాదాల నుంచి ఈజీగా బయటపడొచ్చు..



**ఖమ్మం :**ఈ మధ్య కాలంలో లిఫ్ట్ ప్రమాదాలు బాగా పెరిగిపోయాయి. మరీ ముఖ్యంగా తెలంగాణలో తరచుగా లిఫ్ట్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో నాలుగు వారాల్లో ఏకంగా నాలుగు ప్రమాదాలు జరిగాయి. తాజాగా, ఖమ్మం నగరంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రి లిఫ్ట్ జారి కిందపడింది. ఈ ప్రమాదంలో సరోజనమ్మ అనే మహిళ చనిపోయింది. మనిషి శ్రమను తగ్గించే లిఫ్ట్‌ల కారణంగా లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. కొన్ని సార్లు భద్రతా ప్రమాణాలు పాటించకపోవటం వల్ల, నాసిరకం లిఫ్ట్‌లు వాడటం వల్ల ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. సాధారణంగా లిఫ్ట్ డోర్ల కారణంగా తరచుగా ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. కానీ, ఈ మధ్య కాలంలో ఏకంగా లిఫ్ట్‌లు ఊడి కిందపడిపోతున్నాయి. ఇలా లిఫ్ట్‌లు కింద పడుతున్నపుడు ఏం చేయాలో.. ప్రాణాలు ఎలా రక్షించుకోవాలో చాలా మందికి తెలీదు. లిఫ్ట్ కింద పడుతున్నపుడు ఈ పనులు చేస్తే ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.లిఫ్ట్ కూలిపోతుంటే ఏం చేయాలి?..లిఫ్ట్ వేగంగా కింద పడుతున్నపుడు లిఫ్ట్ ఫ్లోర్ మీద పడుకోవాలి. మీ శరీరాన్నంతా విస్తరించి.. లిఫ్ట్ ఫ్లోర్‌కు బాగా ఆనించాలి. ఇలా చేయటం వల్ల కిందపడ్డపుడు కలిగే నష్టం తీవ్రత తగ్గుతుంది. ఇలా కాకుండా మీరు నిలబడ్డా.. కూర్చొన్నా కూడా దాని తీవ్రత ఎక్కువగా ఉంటుంది. తర్వాత మీ తలను రెండు చేతుల్తో కప్పేసుకోవాలి. ఇలా చేస్తే మీ తలకు ప్రమాదకరమైన గాయాలు అవ్వకుండా ఉంటాయి. సినిమాల్లో చూపించినట్లు చేయకూడదు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మహానగరాల్లో మాయగాళ్లు.. ముఖ్యమంత్రులు ఏం చేస్తున్నారు



**హైదరాబాద్ :**మహానగరాల్లో మాయగాళ్లు.. ఈ మాట ప్రతిపక్ష నాయకులు అనడం లేదు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని అధికార పార్టీ నాయకులే బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ మాయగాళ్లు.. కంటికి కనిపించనివారు కాదు.. ప్రజలతో ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలే కావడం గమనార్హం. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ.. గత నాలుగు రోజులుగా ఈ విషయంపైనే అధికార పార్టీ నాయకుల మధ్య చర్చ జరుగుతుండడం గమనార్హం. దోచుకో-దాచుకో.. నినాదాన్ని ఒంటబట్టించుకున్న ఈ మాయగాళ్ల కారణంగా సర్కార్లు చేస్తున్న మేళ్లు.. సముద్రంలో నీళ్ల మాదిరిగా మారుతున్నాయన్నది అధికార పార్టీలకు అందుతున్న సమాచారం.ఏపీ విషయం ఇదీ..ఏపీలో కూటమి పార్టీలకు 164 మంది ఎమ్మెల్యేలు ఉంటే.. వీరిలో సగానికి పైగా ఎమ్మెల్యేలు.. ఢక్కా ముక్కీ లు తిన్న ఉద్ధండులేనన్నది ప్రస్తుతం జరుగుతున్న చర్చ. ఒకరు.. భూముల కబ్జాలకు సెటిల్మెంట్ లకు తెరదీస్తుంటే.. మరొకరు.. ఇసుక, ఇంకొకరు మద్యం.. ఇవన్నీకాదనుకుంటే.. బదిలీల్లో తమ హవా కోసం ప్రయత్నిస్తున్నా రు.. ఇలా.. జేబు కాదు.. పెట్టెలు నింపుకొనేందుకు కాదేదీ.. అనర్హం అన్నట్టుగా మారిపోయింది. తాజాగా రెండు రోజుల నుంచి టీడీపీ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు.. వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు ఇవే. అధికార పార్టీ ఎమ్మెల్యేలే.. మాయగాళ్లుగా మారి.. ప్రజలనుంచి దోచుకుంటున్న తీరు.. లేఖలు, ఆధారాలతో సహా అందుతున్న పరిస్థితి కనిపిస్తోంది.తెలంగాణలో ఏం జరుగుతోంది తెలం గాణలో పైకి అంతా బాగుందని అనిపించినా.. అంతర్గత కుమ్ములాటలు జిల్లాలస్థాయిలో కాంగ్రెస్ లోనే కనిపిస్తున్నాయన్నది నిర్వివాదాంశం. రియల్ ఎస్టేట్ వెంచర్ల నుంచి నిర్మా ణాల ద్వారా.. ప్రభు త్వం ఇచ్చే సంక్షేమ కార్యక్రమాల నుంచి పథకాల అమలు వరకు.. చేతులు తడుపుకోవడం కాదు.. సంచు లు సైతం నింపేసుకుంటున్న ఎమ్మెల్యేలు.. నగరాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసుకున్న విషయం.. తాజాగా ఇంటెలిజెన్స్ వర్గాలే.. ముఖ్యమంత్రిపేషీకి చేరవేశాయి. వీరిలో పేరు మోసిన నాయకులు, అధిష్టానం దగ్గర బలమైన లాబీయింగ్ చేయగలిగిన నాయకులు ఉండడం గమనార్హం. ముఖ్యమంత్రుల తీరిదీ..ఇక, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల తీరు.. మాయగాళ్లను గుర్తించలేని పరిస్థితిలో ఉండడం గమనార్హం. ఏపీ ముఖస్తుతికి ప్రాధాన్యం ఇస్తున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. వెనుక ఏం జరుగుతున్నా.. మీ పాలన బాగుందన్న ప్రశంసలు వస్తే చాలన్నట్టుగా చంద్రబాబు ఉండడం.. తమ్ముళ్లకు చాలా వరకు కలిసి వస్తోంది. ఇక, తెలంగాణ ముఖ్యమంత్రి అసలు వీటిని పట్టించుకునే తీరికే లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తెలిసి కూడా.. తెలియనట్టే వ్యవహరిస్తున్నారు. ఫలితంగా.. వీరు చేస్తున్న కృషి, ఇరు రాష్ట్రాలను డెవలప్ చేయాలన్న లక్ష్యం.. వంటివి మాయగాళ్లు చేస్తున్న మహా మోసాల కారణంగా.. చిత ్తవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

# బడ్జెట్‌కు 10 వేల సూచనలు అందాయి రేఖాగుప్తా



**న్యూఢిల్లీ:** అసెంబ్లీలో త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌కు సంబంధించి ప్రజల నుంచి సుమారు 10 వేల సూచనలు అందినట్టు ముఖ్యమంత్రి రేఖాగుప్తా తెలిపారు. 'వికసిత్ ఢిల్లీ బడ్జెట్' రూపకల్పన కోసం నిపుణులతో సహా వివిధ వర్గాలను తమ ప్రభుత్వం సంప్రదించిందని, ప్రజల నుంచి ఇ-మెయిల్ ద్వారా 3,300 సూచనలు, వాట్సాప్ ద్వారా 6,982 సూచనలు వచ్చాయని చెప్పారు. వికసిత్ ఢిల్లీ బడ్జెట్‌కు సమగ్ర రూపం ఇచ్చేందుకు ఈ సమాచారం కీలకం కానుందని తెలిపారు."ఇది కేవలం ప్రభుత్వ బడ్జెట్ కాదు. ఢిల్లీ ప్రజల బడ్జెట్. ఇందులో ప్రభుత్వ పథకాల్లో ఏ వర్గాలను దూరంగా ఉంచలేదు. మహిళా సాధికారత, నిరంతరాయ విద్యుత్, నీటి సరఫరా, వాయు కాలుష్య నియంత్రణ, యమునా జలాల ప్రక్షాళన, విద్యాప్రమాణాలను మెరుగుపరచడం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు మెరుగుపరచడం సహా కీలక అంశాలన్నింటినీ చేర్చాం" అని సీఎం వివరించారు.బడ్జెట్ సమావేశాలు మార్చి 24న 'ఖీర' ఫంక్షన్‌తో ప్రారంభమవుతాయని, 25న బడ్జెట్ సమర్పణ జరుగుతుందని, 28వ తేదీ వరకూ సమావేశాలు జరుగుతాయని సీఎం వివరించారు. 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి బడ్జె ఇదని, ప్రధాన అద్దంపడుతుదని చెప్పారు.

# భర్తకు భార్య భరణం చెల్లించాలంటే

**జపాన్ :**భరించలేని భార్యకు విడాకులు ఇవ్వాలంటే భర్త భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. తన సొంత ఆస్తులను భార్యకు కోల్పోవాలి. కోర్టులో భార్య ఏం చెబితే అదే చట్టం!.. హిందూ వివాహ చట్టం గురించి ఇలాంటి ఎన్నో అపోహలు ఉన్నాయి. నిరూపించగలిగితే భర్త కూడా భార్య నుంచి భరణం అందుకోగలడా? అంటే.. అదెలాగో తెలుసా? ఇది తెలుసుకోవాలంటే అసలు కోర్టులు భరణాన్ని ఎలా నిర్ణయిస్తాయో తెలుసుకోవాలి.విడాకుల సందర్భంలో భార్యాభర్తలిద్దరి ఆర్థిక స్థితి, ఆధారపడిన జీవిత భాగస్వామి, పిల్లల న్యాయపరమైన అవసరాలు, దరఖాస్తుదారుడి స్వతంత్ర ఆదాయం -ఆస్తులు లేదా ఆధారపడిన జీవిత భాగస్వామి చేసే చట్టపరమైన ఖర్చులు, ఇరు పార్టీల ఆదాయం, వివాహ సమయంలో ప్రవర్తన, సామాజిక, ఆర్థిక స్థితి, వ్యక్తిగత ఖర్చులు వంటి అనేక అంశాలను ఫ్యామిలీ కోర్టు పరిగణనలోకి తీసుకుంటుంది. ఇవన్నీ చాలా కాంప్లికేషన్లను తెస్తాయి గనుక చాలా భరణ వివాదాలు సుప్రీంకోర్టుకు చేరుకుంటాయి! అని భారత సుప్రీంకోర్టు న్యాయవాది ఒకరు చెప్పారు.భరణ చట్టాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు గతంలోనే హెచ్చరించింది. భరణం ఉద్దేశ్యం ఆధారపడిన జీవిత భాగస్వామికి మద్దతు ఇవ్వడం.. దీని అర్థం ఇతర పక్షాన్ని శిక్షించడం కాదని పేర్కొంది. పురుషులు భరణం పొందవచ్చా? అంటే.. భరణం సాధారణంగా భార్యలకు ఆర్థిక సహాయాన్ని ఉద్దేశించినది.. అయితే చాలా అసాధారణ పరిస్థితులలో మగవారు కూడా భరణం పొందేందుకు భారతీయ చట్టంలో క్లాజ్ ఉంది.హిందూ వివాహ చట్టం, 1955లోని సెక్షన్లు 24 25 ప్రకారం, భర్తలు తమ భార్యలపై ఆర్థికంగా ఆధారపడటాన్ని నిరూపించగలిగితే భరణం అభ్యర్థించవచ్చు. అయితే ప్రత్యేక వివాహ చట్టం 1954 , గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 2005 వంటి చట్టాలు ప్రధానంగా భర్తలు భార్యలకు భరణం చెల్లించడం గురించే నిర్దేశిస్తాయి. భర్త ఏదైనా అంగవైకల్యం కారణంగా సంపాదించలేని స్థితిలో ఉంటే, అతడికి సంపాదించే భార్య భరణం చెల్లించుకోవాలి. అయితే కోర్టులు చాలావరకూ పురుషులకు భరణం ఇవ్వడానికి ఇష్టపడవు! అని సుప్రీం లాయర్ ఒకరు విశ్లేషించారు.




ఇతర దేశాలలో భరణం లెక్కింపులు, జీవిత భాగస్వామి మద్దతు విషయానికి వస్తే వివిధ దేశాలు విభిన్న విధానాలను అనుసరిస్తాయి. అమెరికా, యూకేలో కొన్ని రాష్ట్రాలు కోర్టులు ఒక స్థిరమైన సూత్రాన్ని ఉపయోగిస్తాయి. మరికొన్ని దేశాల్లో జీవితాంతం చెల్లింపుల కంటే స్వల్పకాలిక ఆర్థిక సహాయం కోరతాయి. స్కాండినేవియన్ దేశాలలో భరణం చాలా అరుదు. ఎందుకంటే భాగస్వాములిద్దరూ ఎవరికి వారు సంపాదనాపరులుగా ఉంటారు. చైనా, జపాన్ లో కోర్టులు ఒకేసారి చెల్లింపు పరిష్కారం నిర్ణయిస్తాయి. మధ్యప్రాచ్య దేశాలు షరియా చట్టాన్ని అనుసరిస్తాయి. మద్దతు సాధారణంగా విడాకుల తర్వాత స్వల్ప కాలానికి పరిమితం. భారతదేశంలో విడాకుల వ్యవహారం తప్పుడు పంథాలో భర్తను బలి పశువును చేసే విధంగా చాలా కాలం ఉందని ప్రముఖ అడ్వకేట్ వ్యాఖ్యానించారు. దీనితో పోలిస్తే చాలా దేశాలు తప్పుకు ఆస్కారం లేని విధానాన్ని విడాకులలో అనుసరి స్తున్నాయని ఆయన తెలిపారు.కేసుల వారీగా విధానం భరణ చెల్లింపులను ఇతర పాశ్చాత్య న్యాయ వ్యవస్థల మాదిరిగా కాకుండా, భారతీయ కోర్టులు ప్రతి కేసును ఒక్కొక్కటిగా విడిగా చూస్తాయి. ఇరు పార్టీల ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి కోర్టు ఏకమొ త్తం చెల్లింపు లేదా నెలవారీ నిర్వహణను ఆదేశించవచ్చు. క్రికెటర్ చాహల్- ధనశ్రీ విడాకుల వ్యవహారంలో 4.75 కోట్ల చెల్లింపుతో కాపురం ముగింపు తీర్పు వెలువడిన నేపథ్యంలో భరణంపై మరోసారి చాలా చర్చ సాగుతోంది.

# అలా ఐతే బీజేపీ అధ్యక్షుడు రబ్బర్ స్టాంపే రాజా సింగ్ సంచలనం

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడి నియామకం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. బీజేపీ అధ్యక్ష పదవిపై చాలా మంది సీనియర్ నేతలు ఆశలు పెట్టుకోవడంతో ఎవరిని వరించేది ఉత్కంఠగా మారింది. మరోవైపు కొందరు నేతలు పార్టీ అధ్యక్ష పదవిపై అంతర్గత సమావేశాల్లో మాట్లాడుతుండగా.. మరికొందరు మాత్రం బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు.తాజాగా, బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సొంత పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి త్వరలోనే బీజేపీ కొత్త అధ్యక్షుడు వస్తున్నట్లు చెప్పారు. కొత్త ప్రెసిడెంట్‌ను ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా, జాతీయ నాయకత్వమా? అని ప్రశ్నించారు. అంతేగాక, తెలంగాణ బీజేపీ రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే కొత్త అధ్యక్షుడు రప్పర్ స్టాంప్‌గానే ఉంటారన్నారు.పార్టీ కొత్త అధ్యక్షుడిని జాతీయ కమిటీ నిర్ణయిస్తే బాగుంటుందన్నారు రాజా సింగ్. గతంలో మనం చూసిన అధ్యక్షుడు గ్రూప్ తయారు చేసుకుని పార్టీకి నష్టం చేశారని అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులను, జైలుకెళ్లిన కార్యకర్తలని గతంలో పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చే పార్టీ అధ్యక్షుడు అదే గ్రూపిజం చేస్తే పార్టీకి నష్టమని, ప్రస్తుతం పార్టీలో మంచి నాయకుల చేతులు కట్టి పడేశారని అన్నారు.పార్టీలో సీనియర్ నాయకులకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ కొత్త అధ్యక్షుడు సీఎంతో రహస్య భేటీలు



నిర్వహించవద్దన్నారు. బయటపెడుతున్నారన్నారు.

# భవనాల బిల్డర్లు, సర్వేయర్లకు ఏపీ ప్రభుత్వం శుభవార్త



**అమరావతి :**ఏపీలో ఐదేళ్లుగా కుదేలైన రియల్ ఎస్టేట్ రంగానికి తిరిగి ఊపుతెచ్చేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రియల్ ఎస్టేట్ రంగంలో కీలకమైన బిల్డర్ల కోరిక మేరకు వారికి ఓ కీలక వెసులుబాటునిస్తూ అంగీకారం తెలిపింది. తాజాగా మంత్రి నారాయణతో జరిగిన భేటీలో ఈ మేరకు రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు, అధికారులకు క్లారిటీ ఇచ్చారు. ఇది కచ్చితంగా బిల్డర్లకు తమ భవనాల నిర్మాణం వేగవంతం చేసేందుకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.రాష్ట్రంలో భవన నిర్మాణాలు చేసే బిల్డర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బిల్డింగ్ ఫీజుల్ని వాయిదాల్లో చెల్లించేందుకు మంత్రి నారాయణ అంగీకరించారు. ప్రస్తుతం బిల్డర్లు భవన నిర్మాణం ప్రారంభించగానే ఆయా ఫీజుల్ని ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఇలా భవన నిర్మాణం పూర్తి కాక ముందే ఫీజులు ప్రభుత్వానికి చెల్లించడం తమకు భారంగా మారిందని వారు తెలిపారు. అలా కాకుండా భవన నిర్మాణం పూర్తయి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చేలోగా వాటిని వాయిదాల్లో చెల్లించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.దీంతో ప్రభుత్వం ఈ ఫీజుల్ని భవన నిర్మాణం ప్రారంభమైన తర్వాత వాయిదాల్లో 10 శాతం వడ్డీతో కలిపి చెల్లించేందుకు అనుమతి ఇచ్చింది. తద్వారా వారిపై ఆర్థిక భారం తగ్గనుంది. అదే సమ యంలో 300 చదరపు మీటర్లలో నిర్మించే భవనాలకు సెట్ బ్యాక్ తగ్గింపు, 300-500 చదరపు మీటర్లలో నిర్మించే భవనాలకు సెట్ బ్యాక్ తగ్గింపుతో పాటు టీడీఆర్ బాండ్లు వాడుకునే అవ కాశం కల్పించాలన్న విజ్ఞప్తిపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీంతో ఆయా విష యాల్లోనూ వారికి ఊరటదక్కే అవకాశం ఉంది.మరోవైపు బిల్డింగ్ పర్మిషన్ల కోసం సివిల్ ఇంజ నీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఆన్ లైన్ లో ప్లాన్ దరఖాస్తు చేసేందుకు ఇచ్చే సర్వేయర్ లైసెన్స్ ను కేవలం రూపాయికే ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో ప్రస్తుతం రూ.5 వేలుగా ఉన్న ఈ ఫీజు కాస్తా రూపాయికి తగ్గబోతోంది. అలాగే భవన నిర్మాణాలకు ఫాస్ట్ ట్రాక్ విధానంలో అనుమతుల జారీ విషయంలోనూ చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

# ఏపీలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ పై గుడ్ న్యూస్ నిధుల విడుదల



**అమరావతి :**ఏపీ విద్యార్థులకు ప్రభుత్వం ఎట్టకేలకు గుడ్ న్యూస్ చెప్పింది. విద్యాసంవత్సరం ముగి ంపు దశకు చేరుకున్న తరుణంలో విద్యా సంస్థల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఊరటనిస్తూ ఓ కీలక పథకానికి సంబంధించి రూ.600 కోట్ల బకాయిల్ని ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలో మరో విడతగా రూ.400 కోట్లు విడుదల చేస్తామని కూడా ప్రకటించింది. ఆ లోపు విద్యార్థుల్ని ఇబ్బందిపెడితే ఊరుకోబోమని విద్యాసంస్థల్ని హెచ్చరించింది.ఏపీలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల బకాయిలు భారీగా పేరుకుపోయాయి.దీంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల్లో రూ.600 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో విద్యార్థులు తమ ఫీజుల్ని స్కూల్స్, కాలేజీలకు చెల్లించేందుకు వీలు కలిగింది. ఇప్పటికే ఆయా విద్య సంస్థలు ఫీజు చెల్లించలేదన్న కారణంతో విద్యార్థులకు పలు చోట్ల హాల్ టికెట్లు నిరాకరిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం రూ.600 కోట్ల నిధుల్ని ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం కింద విడుదల చేసింది. త్వరలో మరో రూ.400 కోట్లు విడుదల చేస్తామని కూడా ప్రకటించింది. దశలవారీగా బకాయిలన్నీ చెల్లిస్తామని..విద్యాసంస్థలకు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.
కాబట్టి ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావొద్దని..హాల్ టికెట్లు నిలిపివేస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో విద్యార్థులకు ఊరట దక్కినట్లయింది.తాజాగా శాసనమండలిలో వైసీపీ సభ్యులు విద్యా ర్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా వైసీపీ హయాంలో రూ.4200 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టారని విద్యా మ ంత్రి లోకేష్ తెలిపారు. వీటిన్నింటినీ చెల్లించేందుకు తాము సిద్దంగా ఉన్నట్లు సభా సాక్షిగా హామీ ఇ స్తున్నట్లు లోకేష్ తెలిపారు. దీనికి అనుగుణంగా ఇప్పుడు ఈ నిధులు విడుదల చేసినట్లు తెలుస్తోంది

# ఏపీకి కొత్త డీజీపీ ఎవరు యూపీఎస్సీకి ఐదు పేర్లు పంపిన ప్రభుత్వం

ఏపీలో ఇన్ ఛార్జ్ డీజీపీగా ఉన్న హరీష్ కుమార్ గుప్తా స్థానంలో కొత్త డీజీపీ ఎంపిక కోసం కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇవాళ ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లను యూపీఎస్సీకి పంపింది. ఇందులో మూడు పేర్లను ఎంపిక చేసి తిరిగి యూపీఎస్సీ ప్రభుత్వానికి పంపుతుంది. ఇందులో నుంచి ఒక అధికారిని ప్రభుత్వం డీజీపీగా నియమించే అవకాశం ఉంది. దీంతో కొత్త డీజీపీ ఎవరన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.గతంలో డీజీపీగా పనిచేసిన ద్వారకా తిరుమల రావు రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వం కొత్త డీజీపీ ఎంపిక



చేయాల్సి ఉంది. ఇందుకోసం యూపీఎస్సీకి పేర్లు పంపడానికి సమయం లేకపోవడంతో ప్రభుత్వం తాత్కాలిక డీజీపీగా హరీష్ గుప్తాను నియమించింది. గతంలో ఎన్నికల సమయంలోనూ హరీష్ గుప్తాను ఈసీ ఓసారి డీజీపీగా నియమించింది. దీంతో హరీష్ గుప్తాను ఎంపిక చేసిన ప్రభుత్వం.. ఆయనతో పాటు మొత్తం ఐదు పేర్లను యూపీఎస్సీకి పంపింది.రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీ ఎంపిక కోసం యూపీఎస్సీకి పంపిన పేర్లలో సీనియర్ ఐపిఎస్ లు మాదిరెడ్డి ప్రతాప్, రాజేంద్ర నాథ్ రెడ్డి, హరీష్ కుమార్ గుప్తా, కుమార్ విశ్వజిత్. సుబ్రహ్మణ్యం ఉన్నారు.వీరిలో ముగ్గురిని కేంద్రం ఎంపిక చేసి తిరిగి పంపనుంది. అప్పుడు వారిలో ఒకరిని ప్రభుత్వం డీజీపీగా ఎంచుకునే అవకాశాలున్నాయి. అప్పుడు ఆయన్ను కొత్త డీజీపీగా నియమించనున్నారు. ఎలాగో కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వమే ఉండటంతో ప్రభుత్వ ఛాయిస్ మేరకే డీజీపీ ఎంపిక ఉండొచ్చని తెలుస్తోంది.

# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి



**పశ్చిమగోదావరి** :ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృత్యువాత పడిన ఘటన ఏపీలో చోటుచేసుకుంది. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలం చినకాపావరంకు చెందిన సాయిపవణ్, శరత్ కుమార్ 5వ తరగతి చదువు తున్నారు. ఒంటిపూట బడులు కావడంతో పాఠశాల అయ్యాక కాలువలో స్నానానికి దిగినవారు. శనివారం మధ్యాహ్నం సాయి పవణ్, శరత్ కుమార్ ఇద్దరు కలిసి పాతవయ్యేరు కాలువలో ఈతకు వెళ్లారు. ఇద్దరికి ఈత రాకపోయినా నీటి ప్రవాహంలోకి దిగారు. కాలువలో నీటి ఉధృతి కారణంగా నీటమునిగి మృత్యువాత పడ్డారు.స్థానికులు చూసి బయటకి తీయగా.. అప్పటికే ఇద్దరూ మృతిచెందారు.

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరున్నారు. అనంతరం ప్రమాదం గురించి స్థానికులను అడిగి వివరాలు సేకరించారు. ఇద్దరు విద్యార్థుల మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆకివీడు ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరు విద్యార్థులు ఒక్కసారి మృతి చెందడంతో చినకాపావరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నేటి నుంచి కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ




**వెలగపూడి** : కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ప్రవేశాలకు నేటి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.. సమగ్ర శిక్షా ఎస్పీడీ శ్రీనివాసరావు మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6, 11 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని తెలిపారు. దరఖాస్తులకు సంబంధించి సందేహాలను 70751-59996, 70750-39990 నెంబర్లలో సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చన్నారు.

352 పాఠశాలలు ..ఏపీలో 352 కేజీబీవీలు ఉండగా.. వాటిలో ప్రస్తుతం ఆరో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇటీవలే విడుదలైంది. దీనికి సంబంధించి తాజాగా దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. కేజీబీవీ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 11 చివరి తేదీ అని ఎస్పీడీ తెలిపారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుపేద (బీపీఎల్ పరిధిలోని) బాలికలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు.. పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క సెటైర్లు



**హైదరాబాద్:** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క చెప్పారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు.వరి వేస్తే ఉరి అనలేదా..హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.నేను ఉండేది అక్కడే..బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటున్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మి ంచిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు.

తమ ఇంటికి వస్తే అన్ని విష యాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల షాక్.. సభా హక్కుల ఉల్లంఘన నోటీస్

**నల్గొండ** :తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు షాక్ ఇచ్చారు. ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు అందజేశారు. ఈ మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మంత్రి కోమటిరెడ్డి సభలో అవాస్తవాలు మాట్లాడుతున్నారని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రోడ్లు, భవనాల శాఖకు సంబంధించి మంత్రి ఇచ్చిన సమాధానం సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు.బీఆర్ఎస్ పాలనలో సీఆర్ఎఫ్ నిధులు రాలేదని మంత్రి వ్యాఖ్యానించినట్టు ఫిర్యాదులో స్పష్టం చేశారు. నల్గొండ నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటాయించలేదని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఎస్క్రో అకౌంట్ తెరవలేదంటూ మంత్రి ఇచ్చిన సమాధానం పూర్తిగా అవాస్తవమని విన్నవించారు. సభను తప్పుదోవ పట్టిస్తున్న మంత్రిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. అందుకు సంబంధించిన ఆధారాలను స్పీకర్‌కు సమర్పించారు. కోమ టిరెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసును తక్షణమే అనుమతించాలని కోరారు. మరోవైపు అసెంబ్లీలో అధికార, విపక్షాల మధ్య మరోసారి డైలాగ్ వార్ నడిచింది. రోడ్ల నిర్మాణం విషయంలో తాను అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం సరిగా చెప్పలేదన్న హరీష్ రావు వ్యాఖ్యలకు.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. పీపీపీ మోడల్‌లో రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు లేవని.. హైబ్రిడ్ అన్యూటీ మోడల్ లో ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో రోడ్లు నిర్మిస్తుందని చెప్పారు. 100 శాతం నిధులను ప్రభుత్వమే చెల్లిస్తుందని వెల్లడించారు.గ్రామీణ, రాష్ట్ర రహదారులపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం టోల్ ఫీజు వసూలు చేయబోతుందని గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అవన్నీ అవాస్తవేలనని మంత్రి కోమటి రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల, సిద్దిపేట, రెడ్డి ధ్వజమెత్తారు.



# ఏపీలో డ్రగ్ కలకలం.. ఐసిస్ ఉగ్రవాదులు వాడే డ్రగ్స్

**కృష్ణాజిల్లా** :తెలంగాణ వ్యాప్తంగా కలకలం సృష్టించిన డ్రగ్స్ వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా దుమారం రేపుతోంది. ఇన్నాళ్లు ఛోటా మోటాగా అక్కడక్కడ మాత్రమే తక్కువ మోతాదులో డ్రగ్స్ పట్టుబడ్డప్పటికీ.. ఈసారి మాత్రం ఏపీ వ్యాప్తంగా ఈగల్ టీం జరుపుతున్న దాడుల్లో అధికారులకు సైతం ఊహించని షాక్ తగిలింది. ఐసిస్ లాంటి ఉగ్రవాద సంస్థలు వినియోగించే డ్రగ్స్ ని అధికారులు గుర్తించడం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారంగా మారింది.కృష్ణాజిల్లా అవనిగడ్డలో ఉన్న భార్గవ్ మెడికల్ షాప్ లో ఈ ఐసిస్ డ్రగ్స్ ను గుర్తించారు. ఐసిస్, బోకో హారం లాంటి ఉగ్రవాద సంస్థలు ఈ డ్రగ్ విజయవాడ పరిసరాల్లో మెడికల్ షాపుల్లో సులువుగా లభ్యమవడం ఏంటని షాక్ అవుతున్నారు. ట్రేమడాల్ అనే సైకో ట్రోపిక్ సబ్ స్టెన్స్ (మాదక ద్రవ్యం) అనుమతి లేకుండా అమ్ముతున్నట్టు నిర్ధారించారు. ఆపరేషన్ గరుడలో భాగంగా మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించగా.. సంచలన విషయాలు బయటకు వచ్చాయి.అలసట, నిద్ర రాకుండా ఉండటానికి,



ఎక్కువ సమయం ఉత్తేజంగా పనిచేయటానికి ఐసిస్, బోకోహరామ్ వంటి ఉగ్రవాద సంస్థలు ఉగ్రవాదులకు.. ఈ ట్రెమడాల్ మాత్రలను అందిస్తుంటాయి. అందుకే వీటికి ప్రపంచ వ్యాప్తంగా ఐసిస్ డ్రగ్‌గా, ఫైటర్ డ్రగ్‌గా పేరుంది. గత రెండేళ్ల కాలంలో ఈ ఒక్క షాపులోనే 55, 961 ట్రెమడాల్ ట్యాబెల్ట్స్, 2, 794 ఇంజెక్షన్లు విక్రయించినట్టు తేల్చారు. అవనిగడ్డలోని భార్గవ మెడికల్ స్టోర్స్‌లో ఈ మాదకద్రవ్యాల రాకెట్ జరుగుతున్నట్టు గుర్తించారు.ఇక ట్రెమడాల్ తయారీ, వినియోగంపై 2018 లోనే కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. అంతే కాకుండా చట్టపరిధిలోకి వీటిని తీసుకొచ్చింది. అనుమతించిన పరిమాణం, కాంబినేషన్‌లో మాౖ తమే తయారు చేసి వైద్యుల సూచనలతో విక్రయించాలని స్పష్టం చేసింది. కానీ అధికారుల తనిఖీల్లో ఇప్పుడు ఈ డ్రగ్ బాగోతం బయటపడడం అధికారులను సైతం కలవరపెడుతోంది. రికార్డుల్లోనే అంత మేర సేల్స్ జరిగితే.. లెక్కల్లోకి రాకుండా ఎంకెన్ని విక్రయించి ఉంటారో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మెడికల్ స్టోర్ యజమాని కొనకళ్ల రామ్మోహన్‌పై చట్టం కింద కేసు నమోదు చేసి.. అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు అధికారుల విచారణలో మెడికల్ స్టోర్ యజమాని చాలా కాలంగా ఈ మాత్రలు, ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్టు సమాచారం. దీంతో అవనిగడ్డ పరిసర ప్రాంతాల్లో అనేక మంది ఈ మత్తు పదార్థానికి బానిసలుగా మారి ఉంటారని చేస్తున్నారు.

# తాడిపత్రిలో టెన్షన్ టెన్షన్!..

# వైసీపీ నేత ఇంటిపై రాళ్ల దాడి



**తాడిపత్రి** : వైసీపీ నేత ఫయాజ్ భాష అక్రమ కట్టడాల కూల్చివేతకు మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అధికారులు ప్రయత్నించగా.. వైసీపీ వర్గాలు ప్రతిఘటించడంతో ఇరువర్గీయుల మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. దీంతో అనంతపురం జిల్లా తాడిపత్రిలో టెన్షన్ టెన్షన్‌గా మారింది.నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణంవైసీపీ నేత ఫయాజ్ భాష నూతనంగా నిర్మించిన భవనం మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా ఉందని పలుమార్లు మున్సిపాలిటీ అధికారులు నోటీసులు ఇచ్చారు. వైసీపీ నేత ఫయాజ్ బాషా నూతన భవనం నిర్మాణానికి ఐదు సెంట్లకు మాత్రమే పర్మిషన్ తీసుకుని 12 సెంట్లలో నూతన భవనం నిర్మించారని మున్సిపాలిటీ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో అక్రమ భవన నిర్మాణాన్ని కూల్చేందుకు మున్సిపాలిటీ అధికారులు, కౌన్సిలర్లు వైసీపీ నేత పయాజ్ భాషా ఇంటికి చేరుకున్నారు. వీరిని వైసీపీ నేత ఫయాజ్ భాషా తన అనుచరులతో అడ్డుకున్నారు. ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటుందేమోనని ముందు జాగ్రత్త చర్యగా తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో ఇరువురి మధ్య చర్చలు జరిపారు.ఇరువర్గాల మధ్య రాళ్ల దాడితనకు కోర్టు అనుమతులు ఉన్నాయని పోలీసులకు మున్సిపాలిటీ అధికారులకు వైసీపీ నేత తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన అనుచరులతో పెద్ద ఎత్తున వైసీపీ నేత ఫయాజ్ బాషా ఇంటి వద్దకు చేరుకున్నారు. దీంతో వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో టీడీపీ శ్రేణులు వైసీపీ నేత ఇంటిపై రాళ్ల దాడికి దిగారు.

ఈ రాళ్ల దాడిలో ఇంటి అద్దాలు, సీసీ కెమెరాలు పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి పోలీసు బలగాలను రప్పించి వైసీపీ, టీడీపీ శ్రేణులను చెదరగొట్టడంతో రాళ్లదాడి అదుపులోకి వచ్చింది. జిల్లా ఎస్పీ జగదీష్ తాడిపత్రికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో వైసీపీ, టీడీపీ నేతల మధ్య రాళ్లదాడి జరగడంతో అనంతపురం రేంజ్ డిఐజి షి మోషి, ఎస్పీ జగదీష్, ఏఆర్ ఏఎస్ పి తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ లో మకాం వేశారు. ఎటువంటి అల్లర్లు జరగకుండా తాడిపత్రిలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు.

# వీడెవడండీ బాబూ జాబ్ ఇవ్వలేదని ఏకంగా ఫేక్ ఎస్బిఐ బ్యాంకునే పెట్టేసాడా




**హైదరాబాద్:** బ్యాంకు ఉద్యోగుల పేరిట ఫోన్ చేసి అకౌంట్ వివరాలు సేకరించి మోసాలు చేయడం చూసాం... ఫోన్ కు వచ్చే లింకులు, మెసేజ్ లను ఓపెన్ చేసి డబ్బులు పోగొట్టుకున్నవారిని చూసాం... ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు కొట్టేసే కేటుగాళ్లను చూసాం... ఇలా ఆన్ లైన్ బ్యాంక్ సేవలు అందుబాటులోకి వచ్చాక చాలారకాల మోసాలు వెలుగుచూస్తున్నాయి. ఇదంతా మనకు తెలియకుండా మన బ్యాంక్ డిటెయిల్స్ సేకరించే మోసగించే బ్యాచ్... కానీ మన కళ్లముందే, మన చేతులతోనే డబ్బులిచ్చేలా చేస్తూ ఘరానా మోసాలకు పాల్పడే బ్యాచ్ లు తయారయ్యాయి. అలాంటి ఓ చీటింగ్ ముఠా తమిళనాడులో పట్టుబడింది. ఆన్ లైన్ లో డబ్బులు కొట్టేయడం కాదు ఏకంగా ఓ నకిలీ బ్యాంకునే ఏర్పాటుచేసి దర్జాగా మోసాలకు పాల్పడున్న ముఠా తమిళనాడులో పట్టుబడింది. ఒకటి రెండ్రోజులు కాదు ఏకంగా మూడు నెలలు ఈ నకిలీ బ్యాంకును నడిపారు కేటుగాళ్లు. ఇలా నకిలీ బ్యాంక్ పెట్టారంటే ఏదో చిన్నాచితక బ్యాంక్ అనుకునేరు... దేశంలోనే అతిపెద్ద బ్యాంకైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. అసలు బ్యాంకుకు ఏమాత్రం తీసిపోకుండా ఈ ఎస్బిఐ బ్రాంచ్ ను ఏర్పాటుచేసారు... బ్యాంకింగ్ సేవలను కూడా అచ్చం బ్యాంకులో మాదిరిగానే నిర్వహించారు. మూడు నెలలపాటు ఈ నకిలీ బ్యాంకును నడిపారంటే ఎంత పకడ్బందిగా నిర్వహించారో అర్థమవుతుంది. చాలామంది ఈ ఫేక్ ఎస్బిఐలో అకౌంట్స్ ఓపెన్ చేసారు... మరికొందరు ఆర్థిక లావాదేవీలు జరిపారు. నిత్యం ఖాతాదారులతో ఈ ఫేక్ బ్రాంచ్ బిజీబిజీగా ఉండేది. కానీ చివరకు ఇది ఫేక్ బ్యాంక్ అని తెలిసి లావాదేవీలు జరిపినవారు ఆశ్చర్యపోయారు. ఇంతకాలంగా కొనసాగినా దీన్ని ఎవరూ ఫేక్ బ్యాంక్ గా గుర్తించలేదంటే ఈ కేటుగాళ్లు ఎంత పకడ్బందీగా నిర్వహించారో అర్థమవుతుంది.

తమిళనాడులో కడలూరు జిల్లా పన్రూటి ప్రాంతంలో కమల్ బాబు నివాసముండేవాడు. ఇతడి తల్లి స్టేట్ బ్యాంక్ ఇండియా బ్యాంకులో పనిచేసేది... రెండేళ్ల కింద ఆమె రిటైర్ అయ్యింది. అయితే తల్లి ఉద్యోగాన్ని తనకు ఇవ్వాలని ఎస్బిఐ ఉన్నతాధికారులను కోరాడు కమల్... అందుకు నిబంధనలు అంగీకరించకపోవడంతో జాబ్ రాలేదు.

ఇలా తనకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరిస్తా... మీరిచ్చేదేంటి నేనే సొంతంగా బ్యాంకు పెట్టుకుంటానని అనుకున్నాడు కమల్. చిన్నప్పటినుండి తల్లితో కలిసి బ్యాంకుకు వెళ్లడంవల్ల అతడికి అక్కడ జరిగే కార్యాకలాపాలన్నీ తెలుసు. కాబట్టి అతడికి బ్యాంక్ పేరిట మోసానికి తెరతీసాడు. ప్రింటింగ్ ప్రెస్ లో పనిచేసే ఓ స్నేహితుడిని తన నకిలీ బ్యాంక్ కుట్రలో భాగస్వామ్యం చేసాడు. అలాగే రబ్బర్ స్టాంపులు తయారుచేసే మరో స్నేహితుడిని కలుపుకున్నాడు. ఈ ఇద్దరితో కలిసి పన్రూటి ప్రాంతంలో నకిలీ ఎస్బిఐ బ్రాంచ్ ను ఓపెన్ చేసాడు, కంప్యూటర్లు, లాకర్లు, ఉద్యోగులు... ఇలా అసలైన బ్రాంచులకు ఏమాత్రం తీసిపోకుండా ఫేక్ బ్యాంక్ ను ఏర్పాటుచేసాడు కమల్ బాబు. అసలైన ఎస్బిఐ బ్యాంకులు ఎలా ఉంటాయో అలాగే ఈ ఫేక్ బ్యాంక్ బ్రాంచ్ ను ఏర్పాటుచేసాడు. తన స్నేహితుల సాయంతో ఫేక్ లెటర్ హెడ్స్, స్టాంపులు తయారుచేసుకున్నాడు. ఈ బ్రాంచ్ పేరిట ఓ వెబ్ సైట్ కూడా ఓపెన్ చేసాడు. ఇలా ఖాతాదారులను పూర్తిగా నమ్మించి దాదాపు మూడు నెలల పాటు ఆర్థిక లావాదేవీలు కూడా జరిపాడు కమల్ బాబు.

అసలు బ్యాంక్ మాదిరిగానే అన్ని ఏర్పాటు చేయడంతో ఖాతాదారులకు ఎలాంటి అనుమానం రాలేదు. ఎస్బిఐ ఉన్నతాధికారులుగానీ, స్థానిక పోలీసులు గానీ ఈ నకిలీ బ్యాంకును గుర్తించలేకపోయారు. కానీ ఓ కస్టమర్ కు కమల్ బాబుతో పాటు బ్యాంకులో పనిచేసేవారి తీరుపై అనుమానం వచ్చింది. దీంతో అతడు ఎస్బిఐ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ నకిలీ బ్యాంక్ వ్యవహారం బైటపడింది.

ఇంతకాలం తాము చూసింది, బ్యాంకింగ్ వ్యవహారాలు చేసింది ఓ నకిలీ బ్యాంకులో అని తెలిసి పన్రూటి ప్రజలు ఆశ్చర్యపోయారు. ఎస్బిఐ అధికారుల ఫిర్యాదుమేరకు పోలీసులు రంగంలోకి దిగారు. ఏకంగా ఓ నకిలీ బ్యాంకునే సృష్టించిన కమల్ బాబుతో పాటు అతడి స్నేహితులను అదుపులోకి తీసుకున్నారు. ఆర్థిక మోసాలకు సంబంధించిన కేసులు నమోదుచేసి కటకటాల్లోకి తోసారు. అయితే ఓ ఫేక్ బ్యాంక్ ను ఏర్పాటుచేసి ఏకంగా మూడు నెలలు నడిపాడంటే కమల్ బాబు ఎంత తెలివైనోడో అర్థం చేసుకోవచ్చు... దీన్ని ఇలా మోసాలకోసం కాకుండా నిజాయితీగా వ్యాపారంలోనో, ఇతర ఏదయినా పనిలోనో ఉపయోగించివుంటే బాగుపడేవాడు. ఎంత పకడ్బందీగా చేసినా తప్పుడుపనులు ఎప్పటికైనా బైటపడతాయని ఈ ఫేక్ ఎస్బిఐ బ్యాంక్ వ్యవహారంతో మరోసారి తేలింది.

ప్రజలు కూడా ఆర్థిక లావాదేవీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి... ఒకటికి రెండుసార్లు నిర్ధారించుకోవాలి. లేదంటే కమల్ బాబు లాంటి ఘరానా కేటుగాళ్ల చేతిలో మోసపోవాల్సి వస్తుందని పోలీసులు, ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

- దేశీయంగా రైతులను ప్రోత్సహించాలి

**న్యూఢిల్లీ,మార్చి22:** మన అసవరాలు తీరేలా, మనకు ఆహారాన్ని సమకూర్చేలా దేశీయ వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. వాణిజ్య పంటలను సాగు చేసే రైతులను భారీగా ప్రోత్సహించాలి. వాణిజ్య పంటల సాగుద్వారా లభించిన ఆదాయాన్ని ఆ కుటుంబాలకు చెందేలా చేస్తే వారికి పంటల సాగుపై ఆసక్తితో పాటు ఆదాయం కూడా వస్తుంది. ప్రధానంగా వంటనూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు పెంచాలి. ఇందులో నువ్వులు, వేరుశనగ, కొబ్బరి, కుసుమలు, పొద్దుతిరుగుడు ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ఇస్తే..రైతులు కూడా లాభపడతారు. దేశీయంగా వంటనూనెల ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే విదేశాల నుంచి నూనెల దిగుమతి చేసుకోవాల్సన ఖర్మ ఉండదదు. ఇంధనం, వంటనూనెలపై మనం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకునే అవకాశాలను పాలకులు పరిశీలించడం లేదు. కనీసం వంటనూనెలకు అసవరమైన వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలను పండించి దేశానికి అసవరమైన ఉత్పత్తులు స్వయం సమృద్ధి సాధించాలన్న సంకల్పం పాలకుల్లో కనిపించడం లేదు. అసలు ఇలాంటి ఆలోచన పాలకుల్లో ఉన్నట్లుగా కూడా గోచరించడం లేదు. ఈ క్రమంలో మనం విదేశాలపై ఆధారపడడం, విపరీతంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయడం జరుగుతోంది. దీంతో మన సంపాదన అంతా విదేశాలకు తగులబెట్టాల్సి వస్తోంది. వాణిజ్య పంటల సాగు ఇప్పటి వరకు రైతులకు ఆర్థికంగా పెద్దగా దోహదం చేయడం లేదు. ప్రధానంగా వంటనూనెలను దేశీయంగా తయారు చేసుకోవాలి. అలాగే వంటనూనెల ఉత్పత్తికి అసవరమైన నూనెగింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానంపై ఓ గట్టి నిర్ణయం తీసుకుని మనం వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దీంతో అటు రైతులకు కూడా మేలు జరుగుతుంది. చౌడు నేలలను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. ప్రత్యామ్నాయ పంటలు మనకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా పాలకులు ఆలోచనలుచేయాలి. ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవడంలో భాగంగా మనకున్న సారవంతమైన నేలలను, నదీజలాలను ఉపయోగించి మన పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాలి.వరి, గోధుమ పంటల సాగు ఎండుగడ్డిని సమకూరుస్తుంది. ఇదే పశువులకు ముఖ్య ఆహారం. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి బాలలకు పోషకాహారం సమృద్ధిగా లభించేందుకు దోహదం జరుగుతోంది. పాడిని, మాంసం కోసం కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకాన్ని కూడా పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# ఇంధన విధానంపై సమీక్షించాలి !

కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి. బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ చెరకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది.ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది.




దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజ నాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యమ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చని కూడా అంటున్నారు. సారహీన అంటే చౌడు నేలలను ఉపయోగించు కోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అలాగే సోలార్ పవర్‌పై మరింత విస్తృతంగా పరిశోధనలు జరగగాలి. విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుని, వాహనాలకు విద్యుత్ వాడకాన్ని ఉపయోగించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన పరిశోధనలు జరగాలి. దీని ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

# పెరుగుతున్న విద్యుత్ వాడకం



## వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

**హైదరాబాద్,మార్చి22:** వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. మున్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం భారీగా అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# జవాబుదారీతనం లేని ఎయిర్ ఇండియా


## విమానాల ఆలస్యంపై సుప్రియా సూలే అసహనం



**ముంబై,మార్చి22:** ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణిం చాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్‌ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల

# మంచినే ఆలోచించాలి ..ఆచరించాలి! ( ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,మార్చి22:** మిడత ఓ అల్పప్రాణి. శక్తికి తగిన పని మాత్రమే చేయాలన్నదానికి అది సంకేతం. ఆశకు ప్రలోభాలకు లొంగి, భ్రమపడి మనిషి తలకు మించిన భారాన్ని మోయకూడదు. తుమ్మెద- సారాన్ని గ్రహిస్తుంది. అదే కోవలో, మనిషి తన శ్రవణేంద్రియాలతో మంచినే వినాలి. కర్మేంద్రియాలతో సత్కర్మాచరణ చేయాలి. ఏనుగును పట్టేందుకు గొయ్యి తీసి, పైన పచ్చని ఆకులు, కొమ్మలు పరుస్తారు. ఆశతో కూడిన కోర్కెలతో ఏనుగు అటుగా వెళ్ళి గోతిలో పడిపోతుంది. కోరికలు అదుపులో లేకుంటే మనిషి పరిస్థితీ అంతే! తేనెటీగ నిరంతర శ్రమకు నిదర్శనం. కష్టపడి తేనెను సేకరించి, దాచిపెడుతుంది. తిరిగి శ్రమిస్తూనే ఉంటుంది. ప్రతిబంధకాల దురైనా, సాధకుడు తన ప్రయత్నాన్ని పట్టుదలగా కొనసాగిం



చాలన్న సత్యాన్ని అది చెబుతుంది. లేడిది విశ్లేషణా శక్తి. తాబేలు ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది. ముంగిస- దొరికినదే పెన్నిధిగా భావిస్తుంది. ఇవన్నీ మనిషి గ్రహించాల్సిన సూత్రాలు. సాలీడు లాలాజలంతో గూడు అల్లుకొంటుంది. దానిలో చిక్కువడదు.

# శ్రీ సిద్ధి లింగేశ్వర పశ్చిమాద్రి విరక్త మఠం నేరేడు గోమ్



**22/3/2025 నారాయ ణపేట జిల్లా** :మక్తల్ మండలంలోని, నేరేడుగం స్వామి వారిని శనివారం వారి మఠంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సింహా గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దలు కొత్త శ్రీనివాస్ గుప్తా మక్తల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏ మహిపాల్ రెడ్డి

# ఘనంగా సరస్వతి దేవి మండల పూజ





**22/3/2025/ నారాయణపేట జిల్లా** :మరికల్ మండల కేంద్రంలో గత 41 రోజుల క్రితం ప్రతిష్టించిన సరస్వతి దేవి ఆలయంలో మండల పూజ ఘనంగా నిర్వహించారు, ఉదయం అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో యజ్ఞ కార్యక్రమం పంచామృ తాభిషేకం వేద పండితుల ఆధ్వర్యంలో, మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు ములుగు ఎస్సై విజయ్ కుమార్



**ములుగు:**తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ములుగులి విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, ఈవిటీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియాల వల్ల కలిగే నష్టాల గురించి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించిన ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, మరియు గజ్వేల్ షీటీమ్ బృందం, భరోసా సెంటర్ సిబ్బంది.సోషల్ మీడియాను అవసరం ఉన్న వరకు మాత్రమే వాడుకోవాలి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని చదువుకోవాలి ఇష్టపడి చదివి మీరు అనుకున్న గోల్ సాధించాలిప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలిఈ సందర్భంగా ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, మాట్లాడుతూలి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు,పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పుష్పలత మరియు ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు -ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల ఆరున జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు**



**భద్రాచలం :**వచ్చేనెల 06, 07వ తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు అధికారులతో సహకరించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు శనివారం నాడు సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో భద్రాచలంలో స్వచ్ఛంద సంస్థలు మరియు అధికారులతో భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ముదురుతున్నందున భక్తులు ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా స్వామివారి కళ్యాణం తిలకించడానికి తప్పకుండా కుటుంబ సభ్యులతో వస్తారని అందుకు ఆర్డబ్ల్యూఎస్ మరియు మిషన్ భగీరథ అధికారులు స్వచ్ఛమైన మంచినీరు మజ్జిగ పాకెట్లు సరఫరా చేస్తున్నారని అందుకు స్వచ్ఛంద సంస్థలు మీరు ఈ అధికారులకు సహకరించి మీ సంస్థ ద్వారా వాటర్ పాకెట్లు మజ్జిగ పాకెట్లు భక్తులందరికీ అందే విధంగా చూడాలని ఏ ఒక్క భక్తుడు అసౌకర్యాన్ని గురికాకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉన్నందున ఎక్కువ శాతం మీ స్వచ్ఛంద సంస్థ ద్వారా వాలంటీర్స్ ని నియమించి అందరికీ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని ఆయన అన్నారు. భక్తులు కళ్యాణం తిలకించేటప్పుడు తప్పనిసరిగా సెక్టార్లలో కూడా మంచినీరు మజ్జిగ ప్యాకెట్లు అందేలా సంబంధిత స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. మజ్జిగ ప్యాకెట్లు మంచినీరు సరఫరా చేసే వాలంటీర్లకు ప్రతి సెక్టార్ కు వెళ్లడానికి గుర్తింపు కార్డులు అందిస్తామని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ భక్తులకు మన ఇంటి మనసులు లెక్క భావించి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, విజయలక్ష్మి దామోదర్ రావు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగపరచుకోవాలి

**ఐటీడీఏ పిఓ,బి. రాహుల్**



**భద్రాచలం :**ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని స్వశక్తితో కుటీర పరిశ్రమ నెలకొ ల్పుకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, అలాగే మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించుకొని ఆర్థికంగా లాభాల బాటలో నడవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా నెలకొల్పిన శ్రీ దుర్గా భవాని సెంట్రింగ్ యూనిట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు 15 లక్షల సబ్సిడీతో 25 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన శ్రీ దుర్గా భవాని సెంట్రింగ్ బ్రిక్స్ యూనిట్ను గిరిజన యువతి యువకులు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. యూనిట్ కాస్ట్ మరియు ఇటుకల తయారీ మరియు మార్కెటింగ్ సౌకర్యం గురించి యూనిట్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి 25 లక్షల కాస్ట్ తో శ్రీ దుర్గా భవాని సెంట్రింగ్ యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన సిమెంట్ ఇటుకలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. యూనిట్ ఏర్పాటుకు 25 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 15 లక్షలు సబ్సిడీ మరియు 2,50,000 బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణము 7,50,000 అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని యువతీ యువకులు తెలిపారు . నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని, ఇక్కడ తయారు చేస్తున్న ఇటుకలు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవడానికి కాంట్రాక్టర్స్ తాపీ మేస్త్రీలతో సత్సంబంధాలు పెట్టుకొని సకాలంలో వారికి ఇటుకలు సరఫరా చేయాలని, దీనికి కావలసిన ముడి సామాన్లు సరసమైన ధరలకు కొనుగోలు చేసి మన్నికైన ఇటుకలు తయారు చేయాలని అన్నారు. అలాగే బ్యాంకు ద్వారా తీసుకున్న రుణము ప్రతినెల సకాలంలో చెల్లిస్తే మరల యూనిట్ నడవడానికి అవసరానికి బ్యాంకు అధికారులు రుణాలు అందించడానికి మక్కువ చూపుతారని అన్నారు. అనంతరం సిమెంట్ ఇటుకలు తయారు చేసే మిషన్ మరియు సామాగ్రి పరిశీలించి, ఇటుకలు రవాణా చేసే వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ టి డి ఓ అశోక్ కుమార్,జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు రాజు, వెంకటమ్మ, మహేశ్వరి, వెంకటమ్మ, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా మనుగడ కాపాడాలి నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలి

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం సమక్షంలో సింగరేణి సీఎం డి ఎన్ బలరాం కి, జీఎం కోఆర్డినేషన్ ఎస్ డి ఎం సుభానికి వినతి పత్రాలు అందజేత**



**మణుగూరు :**మణుగూరు ఏరియా మనుగడ కై మణుగూరు ఓసి విస్తరణ అడ్డంకులు తొలగించాలని నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలని, సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు ప్రారంభించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో వారి సహకారంతో హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐఆర్ఎస్)కి , జీఎం కోఆర్డినేషన్ సయ్యద్ మెహబూబ్ సుభానికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ... యాభై సంవత్సరాల చరిత్ర కలిగిన మణుగూరు ఏరియా కొత్త బొగ్గు గనులు ప్రారంభించకపోవడం ఉన్న గనులకు విస్తరణ అనుమతులలో జాప్యం వెరసి మణుగూరు ఏరియా మనుగడనే ప్రశ్నార్థకంలో పడిందన్నారు. నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించి మణుగూరు ఓ సి విస్తరణకు అడ్డంకులు తొలగించాలని మరికొన్ని కొత్త గనులు ప్రారంభించాలని తద్వారా మణుగూరు పూర్వ వైభవం సంతరించుకోవడంతో పాటు మణుగూరు ఏరియా డిపెండెంట్ లకు కూడా ఇక్కడే పోస్టింగ్ ఇవ్వవచ్చని ఆయన అన్నారు. కోల్ ట్రాన్స్ పోర్ట్ రంగంలో కూడా పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.అలాగే తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముక దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టు సింగరేణి పరిరక్షణకు మరికొన్ని కొత్తగా ప్రారంభించాలని ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలని ఆయన ఎండి ని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎండి సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని కోరుతూ హైదరాబాద్ సింగరేణి భవన్ లో కలిసిన రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) రాష్ట్ర నాయకులు బి జనప్రసాద్ గారికి విన తిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు మణుగూరు ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎం సురేందర్ రెడ్డి,పి జయపాల్ రెడ్డి, అడపా స్వామి (తాతబ్బాయి)తూపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# వయోధికుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 వయోవృద్ధుల రక్షణకు ఉన్న చట్టాలకు సంబంధించిన ఫ్లెక్సీలను కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను



సిద్దిపేట : తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు మరియు వయోధికుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 వయోవృద్ధుల రక్షణకు ఉన్న చట్టాలకు సంబంధించిన ఫ్లెక్సీలను కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, సంబంధిత సర్కిల్ ఎస్ఐలుఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను మాట్లాడుతూలి పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం వయోవృద్ధులకు సంబంధించిన చట్టాల గురించి ఏర్పాటు ఫ్లెక్సీలను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా సరే తల్లిదండ్రులను వయోవృద్ధులను పోషించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కన్న తల్లిదండ్రులను పోషించవలసిన బాధ్యత కన్న కొడుకులు మరియు కూతుర్లపై ఉంటుందన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను జీవితంలో మరవకూడదని తెలిపారు. వాళ్లు మనకు జన్మనిచ్చారు కాబట్టి మనం ఈరోజు ఈ సమాజంలో ఒక విలువలతో బతకడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులను దైవ స్వరూపులు వారిని బాధపెట్టకూడదు, తల్లిదండ్రులు కంటతడి పెడితే పిల్లలకు శాపం తగులుతుందని తెలిపారు. ఎవరైనా వారి పిల్లలు తల్లిదండ్రులను సరిగా చూడకపోతే ఆ తల్లిదండ్రులు నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇచ్చినచో వారి పిల్లలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. వారు వినని పక్షంలో 2007 చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే రమేష్, టాస్క్ జిల్లా అధ్యక్షులు, రాయపోల్ నర్సయ్య టాస్క్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఎస్ భూమయ్య టాస్క్ జిల్లా ప్రధాన కార్యదర్శి. మరియు రిటైర్డ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్**
**నూతన టెక్నాలజీని అధికారులు సిబ్బంది అందిపుచ్చుకోవాలి ఏరోజుకు కారోజు అప్డేట్ కావాలి కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి, నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు**



**సిద్దిపేట :** పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., సిద్దిపేట రూరల్ సర్కిల్, దుబ్బాక సర్కిల్ పోలీస్ అధికారులతో పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి (2023, 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సీఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారులిఈ సందర్భంగా కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూలి నూతన టెక్నాలజీని అధికారులు సిబ్బంది అందిపుచ్చుకోవాలి ఏరోజుకు కారోజు అప్డేట్ కావాలి, కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి, నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు, ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి, లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. సీసీటీఎంఎస్ డాటా ప్రతిరోజు మానిటర్ చేయాలి, నేను సైతం సీసీ కెమెరాలను జియో టాకింగ్ చేయాలి, 2023, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు. నాన్ బేలబుల్ వారెంట్ (%చీదీఔం%) సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. %జజు×=% పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ప్రతి అధికారి విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, ఎస్ఐలు అపూర్వ రెడ్డి, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, ఆసిఫ్, గంగరాజు, హరీష్, పరుశురామ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ నుండి డీఎస్సీ 2008కి సెలెక్ట్ అయిన ఎల్వీఆర్ కష్టానికి తగిన ఫలితం దక్కించుకున్న మన స్కూలు మాస్టర్

**ఘనంగా సన్మానించిన స్కూల్ ఉపాధ్యాయ బృందం**



**కోదాడ : మార్చి 22, :** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ నుండి డీఎస్సీ 2008 కి సెలెక్ట్ అయిన ఎల్వీఆర్ ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాల్వాయి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్వీఆర్ సార్ కు మొదటి నుండి పిల్లల పట్ల అత్యంత ప్రేమ, ఆప్యాయత ఉండటంతో, సార్ ఏదో ఒకరోజు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధిస్తారని మేము కూడా భావించాము. అదేవిధంగా సారు కూడా కష్టపడి 2008 డిఎస్సి కి సెలెక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని, అదే సందర్భంలో మన స్కూల్ నుండి దూరం కావటం కూడా కాసింత బాధ అయినా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం మాత్రం ఆశమాషి వ్యవహారం కాదని, జీవితంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించినప్పుడే ఆ జీవితానికి స్వార్ధకత లభిస్తుందని, ఇట్టి విషయంలో ఎల్వీఆర్ సార్ చాలా గొప్పవారు అని, వారి యొక్క మిగిలినటువంటి జీవితం కూడా విద్యార్థులకు అంకితం చేయడం చాలా గొప్ప విషయం అని, ప్రతి ఒక్క విద్యార్థి ఎల్వీఆర్ సార్ ని ఆదర్శంగా తీసుకొని జీవిత ంలో ఎదగాలని, అదేవిధంగా పేద పిల్లలకు సేవ చేసే అవకాశం వచ్చింది. మీరు మరో సర్వేపల్లి రాధాకృష్ణన్ గా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒట్టికూటి శ్రీను, కేఎల్ఎన్,జోషి,రవి, సఫీయా,పల్లవి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు వాహనదారులకు అవగాహన సదస్సు




**ఓదెల: మార్చి 23**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ లకు,వాహనదారులకు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించినారు. ధ్రువీ కరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని వాహనాల పై కేసులు నమోదు చేస్తామని, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవి ంచి వాహనాలు నడపడం, చేసే వారిపై రోడ్ పక్కన వాహనాలు నిలిపే వారిపైన, చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.ఎస్సై దీకొండ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా ఆదా చేసి నీటి వనరులను సంరక్షించాలి

**-ఎంపీడీవో భానుమూర్తి**



**విజయనగరం జిల్లా మెంటాడ: మార్చి 22,** వర్షపు నీటిని ఆదా చేసి నీటి వనరులను సంరక్షిస్తే భవిష్యత్తులో నీటి వనరుల కొరత ఉండదని ఎంపీడీవో భానుమూర్తి అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా లెప్రా సొసైటీ ఆధ్వర్యంలో మెంటాడ గాయత్రి విద్యానికేతన్ సహకారంతో శనివారం ప్రపంచ జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భానుమూర్తి మాట్లాడుతూ భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను ప్రామాణికంగా తీసుకుని భూగర్భ జలాల అభివృద్ధి కొరకు తోడ్పడాలని తద్వారా నీటి కొరతను నివారించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరికి కనీసం రోజువారి అవసరాలు నిమిత్తం 55 లీటర్ల నీరు అవసరమని తాగునీరు ద్వారా వ్యాధుల బారిన పడకుండా మనకు మనం రక్షించుకోవచ్చని మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి కల్పన అన్నారు. కార్యక్రమంలో లెప్రా సొసైటీ కోఆర్డినేటర్ లెంక రమణ నీటి వనరుల ఉపయోగం,జల వనరుల సంరక్షణ పద్ధతులపై
అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెంటాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కె హైమా, పి ధనలక్ష్మి గాయత్రి విద్యా నికేతన్ ప్రిన్సిపాల్ నారాయణరావు, డాక్టర్ జ్యోతి, సూపర్ వైజర్ పి పవి రమణ, లెప్రా సొసైటీలు, విద్యార్థులు, డ్వాక్రా సంఘం సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గెల్లు శ్రీనివాస్ యాదవ్ బిఆర్ ఎస్ వి, రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు

**చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ముందుస్తు బెజ్జూర్ మండలం అధ్యక్షులు, కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలిసులు**

**బెజ్జూర్ :మార్చి 22, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం కేంద్రం లోని బి ఆర్ ఎస్ వి పార్టీ నాయకులు, కార్యకర్తలు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ముందస్తు సమాచారం మేరకు, మండలబి ఆర్ ఎస్ పార్టీ దుర్గం తిరుపతి యూత్ అధ్యక్షులు,, తోడ్సమ్, శంకర్, మోహన్, సేమసోద్దీన్ బాపు, నీకాడి, మోహన్ నాయకులను బెజ్జూర్ ఎస్సై కొట్టె ప్రవీణ్ కుమార్అరెస్ట్ చేసామని తెలిపారు.

## ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు

**-గ్రామ బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ అధికారులు**




**చెన్నారావుపేట: 22 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని పాత ముగ్దుపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ బస్టాండ్ వద్ద శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి గుండా నిరంతరం ప్రయాణికులు ప్రయాణిస్తున్న నేపథ్యంలో ఈ వేసవి కాలంలో వారి దాహాన్ని తీర్చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శంషోద్దీన్ మాట్లాడుతూ: ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.గ్రామ ప్రజలు, ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియం చేసుకోవాలని, తాగునీటిని వృథా చేయొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ననుమాస కర్ణాకర్, గ్రామస్తులు ననుమాస వీరస్వామి, మేకల సదానందం, అలువాల శ్రీనివాస్, శంకేసి రంజిత్, కల్వచర్ల సాంబయ్య, సుంకరి రాజు, మేకల రాజు, నాంపల్లి ఐలుమల్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ వరల్డ్ ఆద్వర్యం లో వరల్డ్ వాటర్ డే వేడుకలు



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,మార్చి 22,:**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు పట్టణం లో గ్రీన్ వరల్డ్ స్వచ్చంద సేవా సంస్థ ఆద్వర్యం లో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా స్థానిక వేంకటేశ్వర కాలనీ లో గ్రీన్ వరల్డ్ వ్యవస్థాపకులు సంతోష్ కుమార్ శర్మ పాణి గ్రా హి ఆద్వర్యం లోనీటి వినియోగం పై,నీటి ఆవశ్యకత పై అవగాహన కార్యక్రమం ర్యాలి నిర్వహించారు.తదుపరి మానవహారం గా ఏర్పడ్డారు."నిరు ఉంటేనే ప్రపంచమంతా సజీవం,నీరు బొట్టు లేకుంటే సమస్తం నిర్జీవం" అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ చప్పా శ్రీరామ్,ఉపాధ్యాయులు సంతోష్, మహిళలు, యువత విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## గ్రామాల్లో నాటు సారాయి తాగడం వల్ల జరిగే అనర్ధాలపై అవగాహన సదస్సు





**పార్వతిపురం మన్యం జిల్లా. మార్చి 22,** డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ విజయనగరం వారి ఆదేశాల మేరకు నవోదయం 2. కార్యక్రమంలో భాగంగా శనివారం గరుగుబిల్లి మండలం సన్యాసిరాజు పేట , కొంకిడివారం గ్రామం లో నాటుసారాయి తాగడం వల్ల జరిగే అనర్ధాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై, సిబ్బంది , పంచాయతీ సెక్రటరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సదరు మండలంలో నాటుసారాయి ప్రభావం ఉన్న కొంకిడివరం , ఎస్ ఆర్ పేట, ఉల్లిభద్ర, లక్నాపురం గ్రామాలను అధికారులు దత్తత తీసుకున్నారని, ఈ గ్రామాలలో నాటుసారాయి అమ్మకాలు నిర్మూలన ధ్యేయంగా రెవెన్యూ, పోలీసు వారి సహకారంతో నిరంతర నిఘా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని, ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సీతానగరం డి పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు.

## జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

**టియూడబ్ల్యుజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు**

**హుజుర్ నగర్బీమార్చి 22** :సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో జర్నలిస్ట్ కాంపాటి సందీప్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు దొంతగాని రాజా రమేష్, టి యు డబ్ల్యు జే 143 నియోజక వర్గ అధ్యక్షులు త్రిపురం రమేష్ రెడ్డి, ఆత్కూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డిఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. హుజూర్నగర్ నియోజకవర్గ రాజ్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కంపాటి సందీప్ పై మఠంపల్లి తహసిల్దార్ అక్రమంగా కేసు పెట్టారని ఈ విషయంపై కలెక్టర్ బహిరంగ



విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మఠంపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులతో మండలంలోని భూముల వివరాలను స్కాన్ చేయించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విధి నిర్వహణలో భాగంగా వీడియోలు తీసిన కంపాటి సందీప్ పై తాహసిల్దార్ అక్రమ కేసు పెట్టారని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేత ప్రభుత్వ రికార్డులను స్కాన్ చేయించిన అధికారులు వారి ఉద్యోగాలు కాపాడుకునే క్రమంలో వీడియో తీసిన జర్నలిస్ట్ పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు.ప్రైవేట్ వ్యక్తులు రెవెన్యూ కార్యాలయంలో ఎలా స్కాన్ చేస్తారని ప్రశ్నించారు. ఆ సమయంలో తాహసిల్దార్ లేకున్నా తాను అక్కడే ఉన్నానని చెబుతూ తన విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.జిల్లా కలెక్టర్ ఈ విషయంపై బహిరంగంగా విచారణ చేయాలని కోరారు. అక్రమ కేసును వెంటనే తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి పిల్లలమర్రి శ్రీనివాస్ జానీ పాషా, దినం కొండ శేషం రాజు, నాగుల్ మీరా,పాలేల్లి నరేష్, ఏరా బోలు వెంకట్ రెడ్డి, రమేష్, తండు వెంకన్న, తండు నరేష్, లక్ష్మణ్, దొంతగాని రమేష్,రుద్ర పంగు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు

## అల్ హాజ్ మహమ్మద్ అబ్దుల్ నాజీమ్ (అదీబ్) రిటైర్డ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సిర్పూర్.టి జీషాన్ ఫంక్షన్ హాల్ గార్డెన్ లో ఇఫ్తార్ విందు

**పాల్గొన్న పట్టణ ప్రజలు, యువకులు, బంధువులు**

**సిర్పూర్ టౌన్: మార్చి 22,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని జీషాన్ ఫంక్షన్ హాల్ గార్డెన్ లో అల్ హాజ్ మహమ్మద్ అబ్దుల్ నజీమ్ (అదీబ్) రిటైర్డ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు ఏర్పా టు చేసి పట్టణ ప్రజలకు, బంధువులకు, స్నేహితులకు,ఇన్విటేషన్ కార్డు, మైక్ సెట్ ల ద్వారా సమాచారం అందించారు. చరవాణి ద్వారా ప్రతి ఒక్కరిని పిలిపించి ప్రత్యేక ప్రార్థనలతో ఇఫ్తార్ విందు చేయించారు.ఈ విందులు ప్రతేక్యగా ఖర్జూర పండ్లు స్వీట్లు,వివిధ రకాల పండ్లు బజ్జిలు పకోడీలు,మిర్చిలు సమోసాలు వివిధ రకాల చిరు తిండిలతో ఉపవాసం రోజా ను విరమించారు.
అనంతరం మగ్రిబ్ నమాజ్ చదివిన తరువాత ప్రతేక్య ప్రార్థన చేశారు.ఆల్ హాజ్ మహమ్మద్ అబ్దుల్ నజీమ్ కుమారుడు అబ్దుల్ రఫీక్ సోదరులతో బంధువులతో కలిసి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏటా కూడా మండలంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు చేయించారు.మగరిబ్ నమాజు అనంతరం అందరికీ (అన్నదాన) కార్యక్రమం భోజనాలు ఏర్పాటు చేశారు.రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందుతో పాటు అన్నదాన కార్యక్ర మాలు చేపట్టడానికి చాలా గొప్ప విశేషం ఉంటుందని మత పెద్దలు అభిప్రాయం. ఈ నెలలో ఒక శాతం పుణ్య కార్యక్రమాలు చేస్తే 70/ శాతం పుణ్య ఫలితం ఉంటుందని, ముస్లిం సో దరులు దానధర్మాలు ప్రత్యే కంగా రంజాన్ మాసంలోనే ఎక్కువ చేస్తారు.నెల రోజు ల పాటు కఠిన ఉపవాస లతో శరీరం ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతో పాటు సర్వ పాపాలు దహించుకు పోతాయని ముస్లిం మత పెద్దలు చెప్తారు.సహార్ నుంచి సూర్యాస్త మయం సమయంలో జరిపే ఇఫ్తార్ వరకు పచ్చి మంచినీళ్లు సైతం తాగకుండా కఠిన ఉపవాసలు చేస్తారు. ముస్లింలు పవిత్రంగా భావించే పవిత్ర ఖురాన్ గ్రంథం రంజాన్ మాసంలో నే ఆవిర్భవించందన్నారు. ప్రతి ముస్లిం సోదరులకు రంజాన్ పండగ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు.ఈ కార్యక్రమంలో అల్ హాజ్ అబ్దుల్ నజీమ్(అదీబ్) రిటైర్డ్ ఫారెస్ట్ డిపార్ట్,కుమారుడు షైన్ బ్రిక్స్, మహమ్మద్ ఖుర్ షీద్ హుస్సేన్,ఇలియాస్ అహ్మద్ సిర్పూర్(టి)ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఖాన్,పట్టణ ప్రముఖులు ప్రజలు,బంధువులు తది తరులు పాల్గొన్నారు.

## ఫేస్ మాస్క్‌గా పసుపును వాడుతున్నారా.. అయితే ఒక్కసారి ఇవి తెలుసుకోండి

పసుపు... ఇది కేవలం వంటగదిలో సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు, ఇది సహజ వైద్యంలో ఒక అద్భుతమైన నిధి. తరతరాలుగా భారతీయ సంస్కృతిలో, పసుపును దాని వైద్య , సౌందర్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా ముఖానికి పసుపు రాయడం అనేది ఒక సాంప్రదాయ పద్ధతి, దీని వెనుక అనేక ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి.పసుపులో కర్కుమిన్ అనే ఒక శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది పసుపు రంగుకు కారణం , ఆరోగ్య ప్రయోజనాలకు మూలం. కర్కుమిన్ ఒక అద్భుతమైన యాంటీఆక్సిడెంట్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. ఈ లక్షణాలే చర్మానికి , శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి.పసుపులోని యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు, వాటి తాలూకు మచ్చలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇది చర్మ రంధ్రాలను శుభ్రం చేసి, బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది,



తద్వారా మొటిమలు రాకుండా చేస్తుంది. ఇప్పటికే ఉన్న మొటిమల వాపును తగ్గించి, వాటిని త్వరగా మానిపోయేలా చేస్తుంది.చర్మం కాంతివంతంగా, యవ్వనంగా:పసుపు ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తుంది. ఫ్రీ రాడికల్స్ చర్మ కణాలను దెబ్బతీసి, వృద్ధాప్య ఛాయలను త్వరగా వచ్చేలా చేస్తాయి. పసుపు ఈ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. చర్మంపై ముడతలు, గీతలు, వయసు మచ్చలు వంటి వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో పసుపు సమర్థవంతంగా పనిచేస్తుంది.చర్మం రంగును మెరుగుపరుస్తుంది:
పసుపు చర్మం రంగును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మెలనిన్ ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది చర్మానికి రంగును ఇచ్చే వర్ణద్రవ్యం. అధిక మెలనిన్ ఉత్పత్తి వల్ల చర్మంపై నల్ల మచ్చలు, పిగ్మెంటేషన్ ఏర్పడతాయి. పసుపు మెలనిన్ ఉత్పత్తిని సమతుల్యం చేసి, చర్మాన్ని సమాన రంగులో, ప్రకాశవంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.గాయాలు, మచ్చలు త్వరగా నయం:పసుపులోని యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గాయాలు, చిన్న కోతలు, కాలిన గాయాలు త్వరగా నయం కావడానికి సహాయపడతాయి. ఇది చర్మ కణాల పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది, తద్వారా గాయాలు త్వరగా మానిపోతాయి, మచ్చలు ఏర్పడకుండా చేస్తుంది.చర్మ వ్యాధులకు ఉపశమనం:పసుపు చర్మ సంబంధిత సమస్యలైన తామర (ఎగ్జిమా), సోరియాసిస్ వంటి వాటి లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఈ వ్యాధుల వల్ల కలిగే దురద, ఎరుపు, వాపు వంటి లక్షణాల నుండి ఉపశమనం కలిగిస్తాయి.

## నీటి సంపులో పడి మహిళ మృతి

**నాగర్ కర్నూల్ జిల్లా : మార్చ్ 22**
కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ధవానీ బాలకృష్ణమ్మ(49) ప్రమాదవశాత్తు ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో పడి మృతి చెందింది. కాలనీ వాసులు చూసి సంపు నుండి బయటకు తీశారు. అప్పటికే మృతి చెందిందని కాలనీ వాసులు తెలిపారు.. మృతురాలి భర్త 15సంవత్సరాల క్రితం చనిపోయాడు. మృతురాలు బాలకిష్టమ్మ కొడుకుతో కలిసి ఉంటుంది.

## బరువును తగ్గించడమే కాదు మెరిసే చర్మాన్ని అందించే అద్భుత పానీయం



వేసవి తాపం నుండి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఇది ఒక అద్భుతమైన మార్గం బార్లీ నీళ్లు. అంతే కాదు దీనిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఒక సహజమైన, రుచికరమైన , శక్తివంతమైన పానీయం ఇది. ఇది శతాబ్దాలుగా అనేక సంస్కృతులలో ఆరోగ్యకరమైన మరియు రిఫ్రెష్ పానీయంగా ఉపయోగించబడుతోంది. దీనిని ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు.శరీర డిటాక్స్‌కు సహాయపడుతుందిబార్లీ నీరులో పొటాషియం, మాంగనీస్, విటమిన్ కాంప్లెక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కాలేయాన్ని శుద్ధి చేయడంతోపాటు మలినాలను బయటికి పంపించేందుకు సహాయపడతాయి. శరీరంలోని విషపదార్థాలను బయటికి పంపి, కొత్త ఒఖ్రని అందిస్తుంది. అంతే కాకుండా ఈ నీరు ఆమ్లత్వాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

# బిగ్ స్క్రీన్‌పై ఐపీఎల్.. బీసీసీఐతో పీవీఆర్ ఒప్పందం



మరికొద్ది గంటల్లో ఐపీఎల్-2025 ప్రారంభం కాబోతోంది. క్రికెట్ ప్రేమికులను రెండు నెలలకు పైగా ఉర్రూతలూగించేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో క్రికెట్ మజాను పెంచేందుకు ప్రముఖ సినిమా ఎగ్జిబిటర్ పీవీఆర్ ఐనాక్స్ ముందుకొచ్చింది. ఐపీఎల్ మ్యాచ్‌లను 30కు పైగా నగరాల్లోని తన సినిమా హాళ్లలో ప్రదర్శించేందుకు ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఒప్పందం కుదుర్చుకుంది శనివారం జరిగే ఐపీఎల్ ప్రారంభత్సోవ వేడుకతో ఐపీఎల్ ప్రసరాలు పీవీఆర్ ఐనాక్స్ సినిమాస్‌లో ప్రారంభమవుతాయి. వీకెండ్ మ్యాచ్‌లతో పాటు ప్లే-ఆఫ్స్, ఫైనల్‌ను పీవీఆర్ ఐనాక్స్‌లో వీక్షించవచ్చని పీవీఆర్ ఐనాక్స్ ఓ ప్రకటనలో తెలిపింది. డాల్బీ సౌండ్, హై క్వాలిటీ విజువల్స్, చక్కటి సీటింగ్ సదుపాయాలు కలిగిన పీవీఆర్ సినిమాస్‌లో మ్యాచ్ చూస్తే నేరుగా స్టేడియంలో మ్యాచ్ చూసిన అనుభూతి కలుగుతుందని పేర్కొంది. గతేడాది కూడా పీవీఆర్ ఐనాక్స్ సినిమాస్‌లో ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారం జరిగింది. గతేడాది లభించిన ఆదరణతో ఈ ఏడాది కూడా ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రదర్శించాలని పీవీఆర్ ఐనాక్స్ యాజమాన్యం నిర్ణయించుకుంది. దక్షిణాదిన అన్ని రాష్ట్రాల మెట్రో నగరాలు, పట్టణాలతో పాటు టైర్-2, టైర్-3 సిటీల్లోనూ పీవీఆర్ సినిమాస్‌లో ఐపీఎ ల్ మ్యాచ్‌లను ప్రదర్శిస్తారు. అలాగే ఉత్తరాదిన మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ, రాజస్తాన్ మొదలైన రాష్ట్రాల నగరాలు, టైర్-2, టైర్-3 సిటీల్లో కూడా ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రదర్శిస్తారు.

# వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే ఎవరికి నష్టం.. కోహ్లీ టీమ్ సేఫేనా





ఐపీఎల్ 2025 సీజన్ మరికొన్ని గంటల్లో షురూ అయిపోతుంది. టోర్నమెంట్ ఓపెనర్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు పోటీపడనున్నాయి. కోల్‌కతాలోని పాపులర్ ఈడెన్ గార్డెన్స్ స్టేడియం ఈ మ్యాచ్‌కు హోస్ట్‌గా ఉంది. అయితే గత కొన్ని రోజులుగా కోల్‌కతాలో వరుసగా వర్షాలు పడుతుండటం, ఇవాళ పొద్దున కూడా వానలు కురవడంతో మ్యాచ్ జరుగుతుందా.. లేదా.. అనే సందేహాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఒకవేళ ఆర్సీబీ-కేకేఆర్ మ్యాచ్ రద్దయితే.. రెండింట్లో ఏ జట్టుకు ఎక్కువ నష్టం.. కోహ్లీ టీమ్ సేఫేనా.. కాదా.. అనేది ఇప్పుడు చూద్దాం..అన్ని ఓవర్ల వరకు..ఒకవేళ ఇవాల్టి మ్యాచ్ రద్దయితే దీన్ని తిరిగి నిర్వహించే అవకాశం లేదు. ఎందుకంటే రిజర్వ్ డే లేదు. ఐపీఎల్‌లో లీగ్ మ్యాచులకు రిజర్వ్ డే ఉండదు. ప్లేఆఫ్స్‌లోని ఎలిమినేటర్, క్వాలిఫయర్స్‌తో పాటు ఫైనల్ మ్యాచ్‌కు మాత్రమే రిజర్వ్ డే ఉంటుంది. కాబట్టి ఒకవేళ వరుణుడి కారణంగా ఫస్ట్ మ్యాచ్ రద్దయితే ఆర్సీబీ-కేకేఆర్ రెండు జట్లకు చెరో పాయింట్ ఇస్తారు. వాన వల్ల మ్యాచ్ లేట్ అయినా.. మ్యాచ్ క్లోజ్ అవడానికి నిర్ణీత సమయం కంటే మరో గంట ఎక్స్‌ట్రా టైమ్ ఇస్తారు. రిజల్ట్ తేల్చేందుకు ఇరు టీమ్స్ కనీసం 5 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసే చాన్స్ ఉంటుంది. రిజల్ట్ రాకపోతే..ఐదు ఓవర్ల మ్యాచ్‌కు కటాఫ్ టైమ్ రాత్రి 10 గంటల 56 నిమిషాలు. అర్ధరాత్రి 12 గంటల 6 నిమిషాల వరకు మ్యాచ్ పూర్తవ్వాలి. ఒకవేళ వరుణుడి కారణంగా మ్యాచ్ మరీ లేట్ అయితే ఓవర్ల సంఖ్యను మరింత కుదించే అవకాశం ఉంటుంది. ఇంత చేసినా రిజల్ట్ రాకపోతే అప్పుడు మ్యాచ్ రద్దు చేసి రెండు జట్లకు చెరో చెరో పాయింట్ ఇస్తారు. కప్పు రేసులో ఒక్కో పాయింట్ ఎంతో కీలకం. కాబట్టి అటు ఆర్సీబీ, ఇటు కేకేఆర్ ఫ్యాన్స్ పూర్తి మ్యాచ్ జరగాలనే కోరుకుంటున్నారు. కాగా, ప్రస్తుతం ఈడెన్ గార్డెన్స్‌లోకి ఆడియెన్స్ రాక మొదలైపోయింది. ఇవాళ పొద్దున వరకు నల్లటి మేఘాలు దట్టంగా కమ్ముకోవడంతో మ్యాచ్ జరగదని అనుకున్నా.. ఒక్కసారిగా వెదర్ చేంజ్ అయిపోయింది. వాన పోయి ఎండ వచ్చేసింది.

# పాత ట్విట్టర్ పిట్ట ఎంత ధర పలికిందంటే

ప్రస్తుతం ఎక్స్ నడుస్తోన్న ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విటర్ 'పిట్ట' మనందరికీ తెలిసిందేకదా.. ఇప్పుడు సదరు పాత ట్విట్టర్ లోగో అయిన ఈ ఐకానిక్ బ్లూ బర్డ్ వేలం వేశారు. వేలంలో ఈ బుల్లి పిట్ట 35 వేల డాలర్లకు అమ్ముడుపోయింది. 'ఆర్ఆర్ ఆక్షన్' అనే సంస్థ నిర్వహించిన తాజా వేలంపాటలో ఈ ధర వచ్చింది. ఈ ఆక్షన్ లో ఈ నీలం పిట్ట లోగో దాదాపు రూ.30 లక్షలకు అమ్ముడైంది. అయితే వేలంలో దీనిని దక్కించుకున్న వ్యక్తి ఎవరనే వివరాలను ఆయన అభ్యర్థన మేరకు సదరు ఆక్షన్ సంస్థ తెలియపర్చలేదు. అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని ట్విట్టర్ హెడ్‌క్వార్టర్ బిల్డింగ్ గోడపై ఇంతకాలం దర్శనమిచ్చిన బ్లూ బర్డ్ లోగో పన్నెండు అడుగుల పొడవు, తొమ్మిది అడుగుల వెడల్పు, 254 కిలోల బరువు ఉండేది.ఇలా ఉండగా, ప్రముఖ కార్ల ఉత్పత్తి సంస్థ అయిన టెస్లా అధినేత, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు సీనియర్ అడ్వైజర్ అయిన ఎలాన్ మస్క్ ట్విట్టర్ ను 2022 అక్టోబర్ లో కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అందుకోసం ఆయన ఒక్కో స్టాక్‌కు 54.20 డాలర్ల చొప్పున మొత్తంగా 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. అప్పటి నుంచి ట్విట్టర్ లో ఎలాన్ మస్క్ అనేక మార్పులు తీసుకొచ్చారు. గతంలో ఉన్న బ్లూబర్డ్ లోగోను 'ఎక్స్'తో రీ బ్రాండ్ చేశారు. దాదాపు 75 శాతం మంది ఉద్యోగులను తొలగించడమేకాదు, కంటెంట్ విషయంలోనూ అనేక మార్పులు తీసుకొచ్చారు. ఇప్పుడు.. ఒకప్పటి ట్విటర్ పాత విలువైన జ్ఞాపకమైన ఐకానిక్ బ్లూబర్డ్ లోగోను అమ్మేశారు.



# ఫిజిక్స్ వాలా ద్వారా ఎందుకంత మొత్తాన్ని సేకరిస్తోంది..




ముంబై, మార్చి 22: భారతదేశంలోని అగ్రశ్రేణి ఎడ్యుటెక్ సంస్థ ఫిజిక్స్ వాలా దేశంలోని విద్యా సాంకేతిక సంస్థల్లో మొదటిదైన ఈ సంస్థ ఐపీవోకు వస్తోన్న సంగతి తెలిసిందే. ఆన్ లైన్ ద్వారా క్లాసులు నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా స్టూడెంట్స్, పేరెంట్స్ కు బాగా దగ్గరైంది. ఈ సంస్థ ఇప్పుడు రూ. 4 వేల 600 కోట్ల విలువైన ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడానికి ఉవ్విళ్లూరుతోంది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ కావడం ఈ కంపెనీకి ఒక పెద్ద అడుగైతే, ఇది స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన మొదటి భారతీయ విద్యా సాంకేతిక సంస్థ కావడం మరో విశేషం.ఐపీవో ద్వారా నిధులు సమకూర్చుకుని ఎడ్యుటెక్ రంగంలో అగ్రగామిగా ఉండాలని ఫిజిక్స్ వాలా అనుకుంటోంది. ప్రతి వారం 9,500 గంటల విద్యా కంటెంట్ ని ఉత్పత్తి చేస్తూనే, భారతదేశంలోని 18,808 పిన్ కోడ్‌లలో విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అధునాతన సాంకేతికతతో పాటు, విద్యార్థులకు మరింత మేలైన ఫీలింగ్ కలిగేలా %ూ×% ఆధారిత టీచింగ్ ఫెసిలిటీస్ ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఐపీవో ద్వారా సేకరించే నిధులతో ప్రపంచవ్యాప్తంగా విస్తరించి మరిన్ని దేశాలలో తమ సేవలు అందించాలని యోచిస్తోంది. వివిధ పరీక్షలకు విద్యార్థుల్ని సన్నద్ధం చేయడమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా మరిన్ని కోర్సులను అందించాలని కూడా యోచిస్తోంది.కాన్ఫిడెన్షియల్ ప్రీ ఫైలింగ్ ద్వారా ఐపీవోకి వస్తామని సెబీని కోరిందీ సంస్థ. దీంతో ప్రాస్పెక్టస్ వివరాలను పబ్లిక్‌కు వెల్లడించకుండా నిలువరించేందుకు కంపెనీకి వీలుంటుంది. ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ, సూపర్‌మార్ట్ కంపెనీ విశాల్ మెగా మార్ట్ తరహాలో ఐపీవోకు గోప్యతా దరఖాస్తు విధానాన్ని ఎంచుకుంది. ప్రక్రియను నిర్వహించడానికి ఫిజిక్స్ వాలా సంస్థ కోటక్ మహీంద్రా క్యాపిటల్, యాక్సిస్ బ్యాంక్, మోర్గాన్, ఇంకా గోల్డ్‌మన్ సాచ్స్ వంటి ప్రధాన పెట్టుబడి బ్యాంకులుభాగస్వామ్యం కుదుర్చుకుంది.

## ఈడెన్‌లో షారూక్ సందడి.. చెన్నైలో అనిరుధ్ సంగీత విందుకు ధ్ధమా



క్రికెట్ ప్రేక్షకులను ఉర్రూతలూగించడానికి ఐపీఎల్ 2025 సర్వసన్నద్ధమైంది. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే తాజా సీజన్ తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడబోతున్నాయి. ఆ మ్యాచ్ కంటే ముందు ఐపీఎల్ 2025 ప్రారంభోత్సవ వేడుకలు అట్టహాసంగా జరగబోతున్నాయి. ప్రముఖ సింగర్లు శ్రేయా ఘోషల్ అర్జిత్ సింగ్, కరణ్ ఔజ్లా ప్రదర్శన ఇవ్వబోతున్నారు.అలాగే బాలీవుడ్ బాద్షా షారూక్ ఖాన్ ఇప్పటికే స్టేడియంకు చేరుకుని సందడి ప్రారంభించాడు. స్టేడియంలో కలియతిరుగుతూ అభిమానులను ఉత్సాహపరిచాడు. జట్టు సభ్యులతో మాట్లాడాడు. సంతోషంగా, ఆరోగ్యంగా ఉండండి అని సూచించాడు. అలాగే విదేశాల నుంచి వచ్చిన ఆటగాళ్లకు స్వాగతం పలికాడు. కొత్త కెప్టెన్ అయిన అజింక్య రహానేకు శుభాకాంక్షలు తెలియజేశాడు. అందరూ బాగా ఆడాలని ఆకాంక్షించాడు. ఇక, బాలీవుడ్ హాట్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఈడెన్ గార్డెన్స్ (%జునవఅ +ఘతీనవఅం%)లో తన డ్యాన్స్ ప్రదర్శనతో అదరగొట్టబోతోంది. ఈ వేడుకల కోసం ఇప్పటికే శ్రేయా ఘోషల్, దిశా పటానీ కోల్‌కతా చేరుకున్నారు. వీరికి బెంగాల్ అభిమానులు ఘన స్వాగతం పలికారు.ఆదివారం చెన్నైలోని చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగబోతోంది. రాత్రి 7:30 గంటలకు చెన్నైలో ఈ మ్యాచ్ ప్రారంభం కాబోతోంది. అంతకంటే ముందు సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ప్రదర్శన చెన్నై అభిమానులను అలరించబోతోంది. ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు చిదంబరం స్టేడియంలో అనిరుధ్ ప్రదర్శన ఉంటుంది.

## కోల్‌కతా చేరుకున్న శ్రేయా ఘోషల్ దిశా పటానీ.. ఐపీఎల్ వేడుకల షురూ




అతి పెద్ద క్రికెట్ సమరం అయిన ఐపీఎల్ 2025 మరికొద్ది గంటల్లో ప్రారంభం కాబోతోంది. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే తాజా సీజన్ తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడబోతున్నాయి. ఆ మ్యాచ్ కంటే ముందు ఐపీఎల్ 2025 ప్రారంభోత్సవ వేడుకలు అట్టహాసంగా జరగబోతున్నాయి. ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ తన గాత్రంతో అభిమానులను అలరించబోతోంది. శ్రేయాతో పాటు ప్రముఖ సింగర్లు అర్జిత్ సింగ్, కరణ్ ఔజ్లా కూడా గళం కలపనున్నారు.ఇక, బాలీవుడ్ హాట్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఈడెన్ గార్డెన్స్‌లో తన డ్యాన్స్ ప్రదర్శనతో అదరగొట్టబోతోంది. ఈ వేడుకల కోసం ఇప్పటికే శ్రేయా ఘోషల్, దిశా పటానీ కోల్‌కతా చేరుకున్నారు. వీరికి బెంగాల్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. వీరి పెర్ఫార్మెన్స్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ వేడులకు కాస్త తక్కువ సమయం మాత్రమే కేటాయించడం కొంత నిరాశ కలిగించే విషయమే. మ్యాచ్‌కు ముందు 35 నిమిషాల పాటు మాత్రమే ఈ ప్రదర్శన జరగబోతోంది. వీరి ప్రదర్శన అనంతరం మ్యాచ్ ప్రారంభమవుతుంది.ఈ మ్యాచ్‌కు సంబంధించి బెంగాల్ క్రికెట్ అసోషియేషన్ గొప్పగా ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే మ్యాచ్‌కు సంబంధించిన టిక్కెట్లన్నీ అమ్ముడుపోయాయి. ఈ వేడుకలను, మ్యాచ్‌ను చూసేందుకు 60 వేల మందికి పైగా ప్రేక్షకులు స్టేడియంకు రాబోతున్నారు. కొన్ని కోట్ల మంది అభిమానులు టీవీల ముందు కూర్చుని ఆరంభ వేడుకలను, మ్యాచ్‌ను వీక్షించబోతున్నారు. స్టార్ స్పోర్ట్స్ ఛానెళ్లలోనూ, జియో హాట్‌స్టార్‌లోనూ ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రసారం కాబోతున్నాయి.

## ఐపీఎల్ ప్రారంభానికి ముందు కీలక అప్‌డేట్..ఆయన పేరు తొలగింపు



ఐపీఎల్ 2025లో మ్యాచ్ ప్రారంభానికి ముందు అభిమానులకు షాకింగ్ న్యూస్ వచ్చేసింది. లెజెండరీ ఫాస్ట్ బౌలర్ ఇర్ఫాన్ పఠాన్ కామెంట్రీ ప్యానెల్ నుంచి రెండేళ్లు నిషేధించబడినట్లు తెలుస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ కోసం కామెంట్రీ లిస్ట్ విడుదలైన క్రమంలో అందులో ఇర్ఫాన్ పఠాన్ పేరు లేదు. హిందీ కామెంట్రీ ప్యానెల్లో ప్రతిసారీ ఉండే పేర్లన్నీ ఉన్నాయి. కానీ ఇర్ఫాన్ పేరు మాత్రం ఈసారి కనిపించలేదు. అయితే పఠాన్ కొంతమంది భారత ఆటగాళ్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు ఇర్ఫాన్‌ను బహిష్కరించారని తెలిసింది.ఇర్ఫాన్ పఠాన్ ఔట్‌చాలా మంది ఆటగాళ్ళను ఇర్ఫాన్ ఉద్దేశపూర్వకంగా వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో పఠాన్‌ను బ్లాక్ చేశారని ఆయా వర్గాలు అంటున్నాయి. గత 2 సంవత్సరాలుగా ఇర్ఫాన్ పఠాన్ కొంతమంది ఆటగాళ్లపై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఇది తెలిసిన ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలగించబడిన మొదటి క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ మాత్రమే కాదు. గతంలో భారత క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్, క్రికెట్ నిపుణుడు హర్ష భోగ్లే కూడా ఉన్నారు. 2020లో భారత్ %జం% దక్షిణాఫ్రికా సిరీస్‌కు ముందు మంజ్రేకర్‌ను బీసీసీఐ కామెంట్రీ బృందం నుంచి తొలగించింది. 2019లో సౌరవ్ గంగూలీపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసినందుకు హర్ష భోగ్లే కూడా శిక్షను ఎదుర్కోవలసి వచ్చింది.

ఇర్ఫాన్ పఠాన్ యూట్యూబ్ ఛానల్ ప్రారంభం 2025 వ్యాఖ్యాత బృందం నుంచి తొలగించబడిన తర్వాత, ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియా ద్వారా కొత్త యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించారు. అతను తన షోకు 'సిద్ధి బాత్ విత్ ఇర్ఫాన్ పఠాన్' అని పేరు పెట్టాడు. అభిమానులు తనకు వీలైనంత మద్దతు ఇవ్వాలని కూడా ఆయన అభ్యర్థించారు. మరి పఠాన్ తన ఛానెల్ ద్వారా అలాగే కామెంట్లు కొనసాగిస్తాడా లేదా అనేది చూడాలి మరి. ఈ విషయాన్ని అభిమానులు ఎలా తీసుకుంటానేది తెలియాలంటే మాత్రం మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## రోహిత్ గ్లౌవ్స్‌పై ఇంగ్లీష్ లెటర్స్.. కొత్త సెంటిమెంట్‌తో మంటలే




క్రికెటర్లకు ఒక్కొక్కరికి ఒక్కో సెంటిమెంట్ ఉంటుంది. మ్యాచుల్లో రాణించాలనే ఉద్దేశంతో తమ నమ్మకాలను ఫాలో అవుతుంటారు స్టార్లు. కిట్ బ్యాగ్స్‌లో దేవుడి ఫొటోలు పెట్టుకోవడం, జేబులో రుమాలు ఉంచుకోవడం, శరీరం పై ఇష్టదైవం లేదా ఫేవరెట్ కొటేషన్స్ టాటూలుగా వేయించుకోవడం లాంటివి చేస్తుంటారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఓ కొత్త సెంటిమెంట్ ఫాలో అవుతున్నాడు. అతడి గ్లౌవ్స్‌పై కొన్ని ఇంగ్లీష్ లెటర్స్‌ను డిజైన్ చేయించుకున్నాడు. మరి.. ఐపీఎల్‌కు ముందు హిట్‌మ్యాన్ ఫాలో అవుతున్న నయా సెంటిమెంట్ ఏంటి.. ఆ అక్షరాలను అతడు ఎందుకు డిజైన్ చేయించాడు.. అనేది ఇప్పుడు చూద్దాం..అర్థం ఇదే..ఐపీఎల్ వేళ ముంబై ఇండియన్స్ క్యాంప్‌లో రీసెంట్‌గా జాయిన్ అయ్యాడు రోహిత్. బ్యాట్ పట్టి జోరుగా సాధన చేస్తూ కనిపించాడు. ఈ టైమ్‌లో అతడి గ్లౌవ్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. ఎందుకంటే దానిపై ఎస్ఏఆర్ అని ఆంగ్లంలో రాసి ఉండటమే.

దీన్ని చూసిన అభిమానులు అర్థం ఏమై ఉంటుందా అని ఆలోచనల్లో పడ్డారు. అయితే ఈ వర్డ్స్‌కు మీనింగ్ తన ఫ్యామిలీనే అని ఫ్యాన్స్ అంటున్నారు. రోహిత్-రితికా సజ్దే దంపతుల కుమార్తె పేరు సమైరా. ఆమె పేరులోని తొలి అక్షరమైన ఎస్‌ను ముందు పెట్టాడని అభిమానులు చెబుతున్నారు. కొడుకు అర్జున్ పేరులోని ఫస్ట్ లెటర్ ఏ.. అంటున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కియారా ఆడ్వాణీ కిర్రాక్



తెలుగు చిత్రాలు 'భరత్ అనే నేను, వినయ విధేయ రామా, గేమ్ చేంజర్' చూసిన వారెవరికైనా అందులో నాయికగా మురిపించిన కియారా ఆడ్వాణఅందం గుర్తుకు రాకమానదు. నార్త్ లో అయితే అమ్మడిని అందం చూసి అందరూ 'జూనియర్ హేమమాలిని' అంటున్నారు. అంటే నవతరం 'డ్రీమ్ గర్ల్' అన్నమాట. ఆమె నటించిన సౌత్ మూవీస్ అన్నీ తెలుగులోనే రూపొందాయి. తొలిసారి కన్నడలో హీరో యశ్ కలసి నటిస్తోంది కియారా. ఆ చిత్రాన్ని మళయాళ నటి దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్నారు. సినిమా పేరు 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రౌన్ అప్స్' నటిస్తున్నారు.

# కోలీవుడ్ బ్యూటీతో డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల డేటింగ్

ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల.. తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కొత్త బంగారు లోకం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న ఈ డైరెక్టర్.. బ్రహ్మోత్సవం మూవీతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు. చివరగా ఆయన తెరకెక్కించిన 'పెదకాపు' సినిమా ప్రేక్షకులను ఆశించిన మేర అలరించలేకపోయింది. ప్రస్తుతం మరో చిత్రం తెరకెక్కించే పనిలో బిజీగా ఉన్నట్టు తెలుస్తోంది.మరోవైపు వివాదాలకు దూరంగా ఉండే శ్రీకాంత్ అడ్డాల గురించి ఓ వార్త.. సినీవర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తన సతీమణితో విబేదాలు రావడంతో ఆయన కోలీవుడ్ హీరోయిన్‌తో కొంత కాలంగా కలిసి జీవిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. దీంతో ఎవరా హీరోయిన్.. ఆ స్టోరీ ఏంటి అని హాట్ డిస్కషన్ నడుస్తోంది. అయితే ఆమె ఎవరో కాదు ప్రముఖ తమిళ నటి బ్రిగిడా సాగాగా చెబుతున్నారు.బ్రిగిడా సాగా తెలుగులో నటించినవి తక్కువ సినిమాలే అయిన తెలుగులో మంచి గుర్తింపు సంపాదించుకుంది. సింధూరం, పెదకాపు చిత్రాలతో ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. పెద



కాపు చిత్రానికి శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహించగా.. ఈ సమయంలోనే వారిద్దరి మధ్య స్నేహం ఏర్పడిందని అంటున్నారు. దాంతో అప్పటి నుంచి వారి మధ్య రిలేషన్ నడుస్తోందని.. ఇప్పటికే చెన్నైలో బ్రిగిడా సాగాతో శ్రీకాంత్ కలిసే ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఈ కారణంగానే తన భార్యతో శ్రీకాంత్ అడ్డాలకు గొడవలు జరుగుతున్నాయని టాక్ నడుస్తోంది.అయితే బ్రిగిడా సాగాను తమిళ చిత్ర పరిశ్రమకు పరిచయం చేసిన వ్యక్తి.. నటుడు, దర్శకుడు పార్థిబన్. కేవలం నటుడుగానే కాకుండా దాదాపు 16 సినిమాలకు దర్శకుడిగా.. 14 సినిమాలకు నిర్మాతగా వ్యవహరించారు. వందకు పైగా సినిమాల్లో యాక్టర్‌గా మెప్పించాడు. యుగానికి ఒక్కడు సినిమాలో రాజుగా ఆయన నటనను ఎవరూ మర్చిపోలేరు. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయనను బ్రిగిడా - శ్రీకాంత్ అడ్డాల రిలేషన్ గురించి ప్రశ్నించగా ఓపెన్ అయ్యారు.బ్రిగిడాను చిత్రపరిశ్రమకు తానే పరిచయం చేశానని.. అందుకే ఈ ప్రశ్నను చాలామంది తనను అడిగారని చెప్పుకొచ్చారు. కానీ వారిద్దరి మధ్య ఎలాంటి రిలేషన్ ఉందో తనకు తెలియదని.. బ్రిగిడా మాత్రం మంచి నటి అని చెప్పారు. ఇలాంటి గాసిప్స్ లను ఆమె పెద్దగా పట్టించుకోదని.. రిలేషన్స్ పెట్టుకుని తన కెరీర్‌ను నాశనం చేసుకోదని స్పష్టం చేశారు. వారిద్దరి మధ్య రిలేషన్ కేవలం రూమర్ మాత్రమేనని ఇచ్చారు.

## ఇళయరాజాకు సూర్య తండ్రి బంగారుకానుక

ఈ మధ్యే లండన్ లో సింఫనీ వినిపించి విజయవంతంగా తిరిగి వచ్చారు ఇళయరాజా ఆయన తొలి చిత్ర కథానాయకుడు శివకుమార్ ఈ సందర్భంగా ఇళయరాజాకు ఓ బంగారుగొలుసు కానుకగా ఇచ్చారు. శివకుమార్



అంటే మనవాళ్ళకు అంతగా తెలియదేమో. తమిళనాట స్టార్స్ గా సాగుతున్న సూర్య కార్తి తండ్రి శివకుమార్. ఇళయరాజా స్వరకల్పనలో రూపొందిన తొలి చిత్రం 'అణ్ణక్కిళి' 1976 మార్చి 14న ఈ చిత్రం విడుదలయింది. ఈ చిత్రంలో శివకుమార్ హీరోగా నటించారు. సుజాత నాయికగా కనిపించారు. ఇందులోని ఇళయరాజా ఆకట్టుకున్నాయి.

# తగ్గేదే లే అంటున్న అల్లు అర్జున్..

## నెక్స్ట మూవీకి ఏకంగా 175 కోట్లు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. పుష్ప 2 అయితే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. దీంతో ఇండియాలోనే హయ్యెస్ట్ గ్రాస్ వసూలు చేసిన చిత్రంగా రెండో స్థానాన్ని దక్కించుకుంది. దీంతో గ్లోబల్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకున్నారు అల్లు అర్జున్. ఈ క్రమంలోనే తన నెక్స్ట ప్రాజెక్టులపై చిత్ర పరిశ్రమలో భారీ అంచనాలు నెలకున్నాయి. అయితే తన తర్వాత చిత్రం త్రివిక్రమ్ తో చేయాల్సి ఉండగా.. అది కాస్త లేట్ అవుతుందని అందుకే ఈ లోపు తమిళ్ డైరెక్టర్ అట్లీతో మూవీకి అల్లు అర్జున్ రెడీ అయినట్టు సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది.ప్రస్తుతం అల్లు అర్జున్ దుబాయ్ లో ఉండగా.. అట్లీ కూడా అక్కడే ఉన్నారని ఇద్దరి మధ్య స్టోరీ డిస్కషన్స్ నడుస్తున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా కథను పక్కాగా సిద్ధం చేసేందుకు ఇరువురూ తీవ్రంగా కృషి చేస్తున్నారని అంటున్నారు. అట్లీ తన మార్క్ స్టైల్‌లో హై-ఎనర్జీ యాక్షన్, ఎమోషనల్





డ్రామాతో ఈ కథను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ప్రాజెక్ట్ అల్లు అర్జున్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ఓ వార్త హాట్ టాపిక్ గా మారింది. ఈ సినిమా కోసం అల్లు అర్జున్ ఏకంగా 175 కోట్లు మూవీకి రెమ్యూనరేషన్ తీసుకుంట ున్నారని సినీ వర్గాల్లో చర్చ నడుస్తో ంది. దీంతోపాటు లాభాల్లో 15% వాటా ఇచ్చేలా 'సన్ పిక్చర్'తో ఆయన ఒప్పందం కుదుర్చుకున్నట్లు భావి స్తున్నారు. అయితే దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉండగా.. అక్టోబర్ నుంచి మూవీ షూటింగ్ ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధఎ ౌెనట్లు అంటున్నారు.అల్లు అర్జున్ ఈ సినిమాలో డ్యూయల్ రోల్ లో నటించనబోతున్నారని అనుకుంటున్నారు. అంతే కాకుండా ఒక పాత్ర పూర్తిగా నెగిటివ్ షేడ్స్‌తో ఉంటుందని తెలుస్తోంది.

## పట్టించుకోవడం లేదంటున్న పూజా బేబీ...

టాలీవుడ్ బుట్టబొమ్మగా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ ను సంపాదించుకున్న పూజా హెగ్డే ప్రస్తుతం భాషా భేదం లేకుండా అగ్రహీరోలతో సినిమాలు చేస్తోంది. కేవలం తెలుగులోనే కాకుండా కోలీవుడ్ బాలీవుడ్ వరుస ఛాన్స్ లు అందుకుంటూ స్టార్ ఇమేజ్ ను మరింత పెంచుకుంటుందీ డస్కీ బ్యూటీ. అయితే ఈ మధ్య సినిమా ఛాన్స్ లతో పాటు షాకింగ్ కామెంట్స్ తో సెన్సేషన్ గా మారుతోంది. తాజాగా జిగేల్ రాణి చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి.పూజా హెగ్డే కెరీర్ క్లోజ్ అనుకుంటున్న టైంలో స్టార్ హీరోలతో పాటు టైర్ 2 హీరోలతో ఛాన్స్ లు కొట్టేసింది. అయితే తాజాగా నీలాంబరి చేసిన కామెంట్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ గా మారాయి. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బ్యూటీ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకుంది. స్టార్ హీరోయిన్ అయినప్పటికి తాను కూడా వివక్షతను ఎదుర్కొన్నట్లు సంచలన వ్యాఖ్యలు చేసింది. కో-స్టార్స్ వల్ల ఇబ్బందులు పడ్డారా? అని అడిగిన క్వశ్చన్ కు బ్యూటీ చేసిన షాకింగ్ కామెంట్స్ వైరల్ గా మారాయి. పైగా హీరో హీరోయిన్లకు చూపించే తేడా గురించి చెప్పేసింది.ఇండస్ట్రీలో హీరోయిన్ల పై ఓ రకమైన చిన్న చూపు ఉంటుందని, కనీసం పోస్టర్లలో కూడా వారి పేర్లు వేయరని చెప్పుకొచ్చింది. ఇక షూటింగ్ సెట్ లో హీరోలకు కారవాన్ పక్కనే ఇస్తారు.



## కారవాన్‌లో దుస్తులు మార్చుకుంటుంటే..



'అర్జున్ రెడ్డి' ఫేం షాలినీ పాండే తాజాగా 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌తో అలరించారు. షబానా అజ్మీ, జ్యోతిక కీలక పాత్రల్లో నటించిన సిరీస్ ఇది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సిరీస్ చిత్రీకరణ సందర్భంగా షబానా అజ్మీ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని ఆమె చెప్పారు. అలాగే తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఓ దక్షిణాది దర్శకుడి వల్ల ఇబ్బంది పడినట్లు చెప్పుకొచ్చింది."జబల్‌పూర్‌కు చెందిన నేను.. సినిమాల్లో రాణించాలనే ఆశతో కుటుంబాన్ని వదిలేసి వచ్చాను. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఫేస్‌బుక్‌లో నా ఫొటోలు చూసి 'అర్జున్ రెడ్డి'లో అవకాశం ఇచ్చారు. ఆయన టీమ్ నుంచి నాకు ఫోన్ వచ్చినప్పుడు నిజమేనా? కాదా? అని కూడా ఆలోచించలేదు. ఫొటోలు అచి?గారు పంపించేశాను. అలా, 'అర్జున్ రెడ్డి 'తో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నా. ఈ జర్నీలో తోటి నటీనటులు, దర్శక-నిర్మాతలు నాకెంతో సపోర్ట్‌గా నిలిచారు. ఆయా సినిమాలకు సంబంధించి నా అభిప్రాయాలను చాలా గౌరవించారు. అయితే, ఈ ప్రయాణంలో నేనూ సవాళ్లు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. కెరీర్ ఆరంభంలో దక్షిణాదిలో ఓ సినిమా చేస్తున్నప్పుడు.. ఆ దర్శకుడి ప్రవర్తన వల్ల ఇబ్బంది పడ్డా. కారవాన్‌లో నేను దుస్తులు మార్చుకుంటున్న సమయంలో నా అనుమతి లేకుండానే దర్శకుడు డోర్ తీశాడు. నాకెంతో కోపం వచ్చింది. వెంటనే ఆయనపై కేకలు వేశా. దాంతో ఆయన అక్కడ నుంచి వెళ్లిపోయాడు. చుట్టూ ఉన్న వాళ్లు అలా ఆగ్రహం వ్యక్తం చేయడం కరెక్ట్ కాదన్నారు. నాకు మాత్రం తప్పుగా అనిపించలేదు.

## పృథ్వీరాజ్ తెరపై అద్భుతం చేశారు.. అదేంటో చూస్తారు..



మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్9 పృథ్వీరాజ్ సుకుమారన్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం ఎంపురాన్' ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మార్చి 27న మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్లో ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఎంపురాన్ బ్లాక్ బస్టర్ అయితే: మోహన్‌లాల్'మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న దిల్ రాజు గారికి థాంక్స్. 47 ఏళ్లుగా ఈ సినీ ఇండస్ట్రీలో నా ప్రయాణంలో తెలుగు చిత్ర సీమతో ఎంతో అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు గారితో నటించే అదృష్టం నాకు కలిగింది. తెలుగు ప్రేక్షకులు చూపించే ప్రేమ ఇంకెక్కడా దొరకదు. ఇండియాలోనే టాలీవుడ్ ది బెస్ట్ ఇండస్ట్రీగా ఉంది. కేరళలో మేం అన్ని భాషల చిత్రాలను చూస్తాం. ఇప్పుడు మా సినిమాల్ని వాళ్లు చూస్తున్నారు.

## తగ్గేదే లే అంటున్నాడుగా...

దర్శక ధీరుడు రాజమౌళి ఎరినాలోకి వెళితే... ఆయన రూల్స్ ఫాలో కావాలి. జక్కన్నతో సినిమా అంటే ఆయన చెప్పిన నిబంధనలే ఆచరించాలి. 'ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను' అని మహేశ్ బాబు'పోకిరి'లో చెప్పిన డైలాగ్ నిజానికి రాజమౌళికి వర్తిస్తుందని ఆయనతో సినిమాలు చేసిన ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ చెబుతుంటారు. ఒక్కసారి ఒక మాట చెప్పాడంటే... అదే ఆయన టీమ్ కు శాసనం అని కూడా అనుకుంటూ ఉంటారు. అలాంటి రాజమౌళి శాసనాన్ని ఇప్పుడు మహేశ్ బాబు ధిక్కరించాడనే వార్తలు ఫిల్మ్ నగర్ లో చక్కర్లు కొడుతున్నాయి. మహేశ్ బాబు తన కూతురు సితాం కలిసి ట్రెండ్స్ కు చేసిన వాణిజ్య ప్రకటన బయటకు వచ్చిన దగ్గర నుండి ఈ రూమర్స్ కు రెక్కలు వచ్చేశాయి.నిజానికి రాజమౌళి తాను ఏ హీరోతో సినిమా చేసినా... చాలా ఆంక్షలు పెడతాడని చెప్పుకుంటారు. బయట ఎక్కువగా ఎక్స్ పోజ్ కాకూడదని, ఎక్కువగా ఫోటో షూట్స్ చేయకూడదని, వాణిజ్య ప్రకటనలకు దూరంగా ఉండదలని చెబుతాడట. అలా చేస్తే మూవీ గెటప్ రివీల్ అయిపోతుందని భావిస్తాడట. మహేశ్ బాబు కూడా ఆ మధ్య పబ్లిక్ లో కనిపించకపోయే సరికీ చాలామంది రాజమౌళి రూల్స్ బుక్ ను మహేశ్ ఫాలో అయ్యి పబ్లిక్ అప్పీయరెన్స్ తగ్గించేశాడని భావించారు. పైగా ఎప్పుడూ లేని విధంగా మహేశ్ బాబు భారీగా గడ్డం పెంచేసరికీ ఈ కొత్త లుక్ లో అతను ఎలా ఉంటాడో చూడాలని అప్పట్లో అభిమానులు తహతహలాడిపోయారు. కానీ మహేశ్ బాబు ముఖం కనిపించకుండా క్యాప్ మెరుపులా మెరిసి మాయమైపోయే వాడు.



## మళ్లీ బాంబ్ పేల్చిన వేణు స్వామి.. ప్రభాస్, సమంత, విజయ్ చనిపోతారని కామెంట్స్



ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామి తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితులే. నా రూటే సపరేటు అనేలా ఎప్పుడూ ఏదో ఒక బాంబ్ పేలుస్తూనే ఉంటారు ఈయన. సమంత- నాగ చైతన్య విడిపోతారని వారి ఎంగేజ్ మెంట్ అయిన తరువాత చెప్పడం.. అ విధంగానే వారు విడిపోవడంతో ఆయన బాగా ఫేమస్ అయ్యారు. అప్పటి నుంచి సెలబ్రిటీల జాతకాలను, రాజకీయాల గురించి సైతం కామెంట్స్ చేశారు.గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఓడిపోతారని.. జగన్ కి మహర్దశ పడుతుందని అన్నారు. కానీ అది రివర్స్ అయ్యింది. అలానే ప్రభాస్ కి ఇప్పట్లో హిట్ రాదని చెప్పి అబాసుపాలయ్యారు. గత ఎన్నికల విషయంలో సైతం కూటమి ఓడిపోతుందని చెప్పడంతో.. గెలిచిన తర్వాత కూటమి కార్యకర్తలు ఆయనను గట్టిగా ట్రోల్ చేస్తున్నారు. అంతే కాకుండా నాగ చైతన్య, శోభిత పెళ్లి చేసుకుంటే విడిపోతారు అంటూ వ్యాఖ్యానించారు. అయితే రీసెంట్ టైమ్స్ లో సోషల్ మీడియా వేదికగా ఆయనపై గట్టిగానే కౌంటర్లు పడుతున్నాయి.అయితే ఇప్పుడు ఏకంగా వేణు స్వామికి సంబంధించిన ఒక సంచలన ఆడియో లీకై అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జ్యోతిష్య శాస్త్రం ఆధారంగా ముగ్గురు స్టార్స్ చనిపోతారని చెప్పి హాట్ బాంబు పేల్చారు. ఒక హీరోయిన్, ఒక హీరో ఆత్మహత్య చేసుకునే రోజు దగ్గర్లోనే ఉందని చెప్పడంతో ఈ విషయం కాస్త సంచలనంగా మారింది.సమంత, విజయ్ దేవరకొండ, ప్రభాస్ లలో ఎవరో ఒకరు సూసైడ్ చేసుకుంటారని, తన లెక్క ప్రకారం విజయ్ దేవరకొండ సూసైడ్ చేసుకుంటారని, ఈ విషయాలు మునుముందు తెలుస్తాయని, ఇంకా మీడియాకు తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు అంటూ కూడా ఆయన తెలిపారు. దీనికి తోడు ప్రభాస్ గురించి కూడా మాట్లాడుతూ.. ప్రభాస్ కు శరీరమంతా గాయాలే ఉన్నాయి .కానీ ఈ విషయాన్ని ఎవరికీ చెప్పడం లేదు.ఇటు 'రాజాసాబ్' చిత్రం కూడా అందుకే పోస్ట్ పోన్ చేసుకుంటూ వెళ్తున్నారని, ఇవన్నీ ముందు జరగబోతున్నాయి.అన్ని అయిన తర్వాతే మాట్లాడుకుందాం

## చిన్నప్పుడు లైంగిక వేధింపులు ఎదుర్కొన్నా అంటూ బోరున ఏడ్చేసిన స్టార్ హీరోయిన్..



తమిళ స్టార్ హీరో శరత్ కుమార్ కూతురుగా చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్. తనదైన నటనతో తమిళ్ లోనే కాకుండా తెలుగులోనూ అభిమానులను సంపాదించుకుంది ఈ భామ. తెలుగులో రవితేజ నటించిన క్రాక్, తేజ సజ్జా హనుమాన్, బాలయ్య వీర సింహారెడ్డి సినిమాల్లో నటించి ప్రేక్షకులకు మరింత చేరువైంది. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తున్న ఈ భామ.. రీసెంట్ గానే తన బాయ్ ఫరెండద ని పెళ్లి చేసుకొని వైవాహిక జీవితం లోకి అడుగుపెట్టింది.ఇక అటు సినిమాలతో పాటు బుల్లితెరపై కూడా పలు కార్యక్రమాల్లో అప్పుడప్పుడు తళుక్కున మెరుస్తోంది. రీసెంట్ గా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఈమె లైవ్ లోనే అందరి ముందు కన్నీళు పెట్టుకుంది. ఓ డాన్సర్ తన జీవితంలో ఎదుర్కొన్న లైంగిక వేధింపులు గురించి వాపోయింది. ఈ క్రమంలోనే ఆమె ఒక్కసారిగా కంటతడి పెట్టుకుంది. ఈ క్రమంలోనే వరలక్ష్మి శరత్ కుమార్ సైతం డాన్సర్ జీవితంలో ఎలాగైతే జరిగిందో.. తన జీవితంలో కూడా అలానే జరిగింది అంటూ షాక్ ఇచ్చింది.నేను చిన్నతనంలోనే లైంగిక వేధింపుల బారిన పడ్డాను. నీది నాదీ ఒకటే కథ అంటూ వరలక్ష్మి కన్నీళ్లు పెట్టుకుంది. సదరు డాన్సర్ ని చూస్తుంటే తన జీవితమే మళ్ళీ గుర్తొచ్చేసింది అని.. చిన్నప్పుడు అలాంటి బాధలను ఎదుర్కొన్నానని చెబుతూ వరలక్ష్మి శరత్ కుమార్

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861